1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం 11 జూన్ 2023

ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలి

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని, ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కే.అశోక్ అధ్యక్షతన సంగారెడ్డిలోని కేకే భవన్‌లో నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి. లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వై జ్ఞానమంజరి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైతున్న సందర్భంగా పాఠశాలలు బాగా నడవాలంటే పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. దానికోసం పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. మన ఊరు మనబడి మనబడి కార్యక్రమాన్ని వేగిరం చేసి అన్ని పాఠశాలలకు విస్తరించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. హైస్కూల్స్‌లో సబ్జెక్ట్ టీచర్ల కొరతను తగ్గించడానికి ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బదిలీలు చేపట్టాలని, సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూల్‌లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, కేజీబీవీ, యుఆర్ఎస్ లలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు బేసిక్ పే వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని విద్యార్థుల నమోదు పెంచుకోవాలని కోరారు. తెలంగాణకు దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా జూన్ 20న నిర్వహిస్తున్న విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలల బాగు కోసం డీఎస్సీ నోటిఫికేషన్ వేయాలని, పర్యవేక్షక అధికారులైన డీఈవో, ఎంఈఓ, డిప్యూటీ ఈవో పోస్టులను వెంటనే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, ఉపాధ్యక్షులు జే. కాశీనాథ్, ఎం. సువర్ణ జిల్లా కార్యదర్శిలు శామయ్య, అరుణశ్రీ, సంయోద్దీన్, జగన్మోహన్, అనురాధ,కృష్ణంరాజు నాయకులు విజయానంద్, జ్యోతి, జ్యోతిలింగం, రాములు, విట్టల్, ఉమాదేవి, కౌసల్య, ప్రసన్న, ధనరాజ్, వెంకయ్య సనా ఫాతిమా, శంకర్, భీమ్రావు, సర్దార్, కేశవరావు, ప్రభాకర్ హనుమాన్లు, విట్టల్, రాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అవసరంలేని వస్తువులను త్రిబుల్‌ఆర్‌కు ఇవ్వాలి

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ప్రజలందరూ అవసరం లేని, ఇంట్లో వాడకుండా ఉంటున్న వస్తువులను, చెప్పులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, పాత బట్టలు, ప్లాస్టిక్ వస్తువులు, పాత పుస్తకాలు, పాత బొమ్మలుంటే త్రిబుల్ ఆర్ సెంటర్లకు ఇవ్వాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న కోరారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని 2వ ,15వ వార్డులో త్రిబుల్ ఆర్ సెంటర్‌కు పాతబస్తులు ఇవ్వాలని అవగాహన సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘ మంత్రి కేటీఆర్ , సిడిఎంఏ హైదరాబాద్ ఆదేశాల మేరకు ప్రతి శనివారం ప్రతి వార్డులో పాత వస్తువుల వాడకంపై అవగాహన కల్పిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అనిత, కమిషనర్ రాజమల్లయ్య కౌన్సిలర్ లు బోజు రమాదేవి రవీందర్, కొంకటి నళిని దేవి, అయిలేని శంకర్ రెడ్డి, ఎం డి ఆయుబ్, వార్డ్ ఆఫీసర్స్, వార్డ్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ.. వ్యక్తి మృతి

నవతెలంగాణ-నంగునూరు



రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందాడని రాజగోపాల్ పేట హెడ్ కానిస్టేబుల్ రంగారెడ్డి తెలిపారు. ఈ నెల 9న సాయంత్రం ధూల్మిట్ట మండలం జాలపల్లి గ్రామానికి చెందిన బందారం ఎల్లయ్య (43) తన మోటార్ సైకిల్ పైన జాలపల్లి నుండి నంగునూరు గ్రామానికి వస్తున్నాడు. అజుమోద్దీన్ మామిడి తోట వద్ద ఎదురుగా నంగునూరు గ్రామానికి చెందిన యాట సాయిబాబా తన బైక్‌పై అతివేగంగా వస్తూ బందారం ఎల్లయ్య బైక్‌ను టక్కర్ ఇచ్చాడు. దీంతో ఎల్లయ్యకు తలకు, ఛాతికి గాయం కాగా సిద్దిపేట ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య బందారం స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ వివరించారు.

రన్నింగ్ పోటీలను విజయవంతం చేయండి

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 12న తెలంగాణ రన్ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నుండి 10 కే, రన్ 5కే రన్ నిర్వహించనున్నట్లు సీపీ. ఎన్. శ్వేత తెలిపారు. ఆ రన్ కార్యక్రమానికి మంత్రి హరీశ్ రావు హాజరవుతారని, ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈ పోటీలలో పాల్గొనాలని కోరారు. పోటీలో పాల్గొని ప్రతి విభాగంలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన విజేతలకు వేరువేరుగా వారి విభాగాల్లో క్యాష్ ప్రైజ్, మెడల్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

ఈనెల 12 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పబ్లిక్ పరీక్షలకు జిల్లాలో వున్న 24 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేయనున్నట్లు సీపీ. ఎన్. శ్వేత తెలిపారు. ఈ సెక్షన్ 20వ తేదీ వరకు అమలులో ఉంటుందని, పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల వరకు వున్న అన్ని జిరాక్స్ సెంటర్స్‌ను మూసి వేయాలన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

గ్రూప్ వన్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్ తెలిపారు. శనివారం ఆయన గ్రూప్ వన్ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పరీక్ష కేంద్రంలో బందోబస్తు ఏర్పాటు చేశామని, 20 పరీక్షా కేంద్రాల్లో ప్రతి సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రం వద్ద ఎవరు గుమిగూడవద్దని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుపవద్దని తెలిపారు. పరీక్షకు వచ్చేవారిని అన్ని విధాలుగా తనిఖీ చేసిన తర్వాత లోనికి పంపించాలని సూచించారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన ముస్త్యాల సంతోషమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే జిఎంఆర్

నవ తెలంగాణ - అమీన్ పూర్



అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడ గ్రామ పరిధిలోని హరివిల్లు టౌన్‌షిప్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్ఠాపన ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల్లో భక్తి భావం పెంపొందించేందుకు దేవాలయాల నిర్మాణం ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఎంపీపీ దేవానందం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ నితీష శ్రీకాంత్ పాల్గొన్నారు.

మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం


నవతెలంగాణ ఐడిఏ బొల్లారం



జిన్నారం మండలం ఊట్ల గ్రామపంచాయతీ రాంనగర్ కాలనీలో గల నివాసం ఉంటున్న సంకు నర్సింలు గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని బొల్లారం వైస్ చైర్మన్ అంతి రెడ్డి గారి అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో జిన్నారం మండల వైస్ ఎంపీపీ గంగు రమేష్, పట్లలో మహేందర్ రెడ్డి, సాయిలు, ప్రవీణ్ చారి, మధు, నరసింగరావు. భాస్కర్. టిల్లు. విజయ్. భాస్కర్. మహేష్. గణేష్. శీను. భాస్కర్. తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదింటి పెళ్లికి నీలం మధు సాయం

నవతెలంగాణ జిన్నారం



జిన్నారం మండలం శివానగర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బ్యాతోలు పూలమ్మ-గోపాల్ దంపతుల కూతురు కీర్తన వివాహానికి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ శనివారం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మేరకు ఎన్ ఎమ్ ఆర్ సమన్వయ కర్త శ్రీ.వీర్నాల సత్యనారాయణ, ఇంద్రేశం బండి పురుషోత్తం,శివానగర్ నిరుడి శ్రీనివాస్,రాచమల్ల అరుణ్ గౌడ్, గుడిసెల నవీన్ ముదిరాజ్, పోలోబోయిన భిక్షపతి,అర్జున్ నాగరాజు, జూకంటి అభిలాశ్,బ్యాతోల్ భాస్కర్,బ్యాతోలు మహేశ్, యాదగిరి,హరికృష్ణ, నానీల బృందం సదరు సహాయాన్ని పూలమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఘనంగా ఆనంద్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం



ప్రముఖ సంఘ సేవకుడు, బొల్లారం బీజేపీ అధ్యక్షుడు కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం బీజేపీ పార్టీ శ్రేణులు, అభిమానులు తరలి వచ్చి జన్మదిన కేక్ లు కట్ చేసి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తోచినది పేదలకు ప్రజలకు సేవలు అందించాలని ఆయన కోరారు.

విత్తన దోపిడీ

ఖరీఫ్ సీజన్ పనులు ప్రారంభమయ్యాయి. వివిధ రకాల పంటల సాగు కోసం రైతులు విత్తనాలు సేకరించుకుటున్నారు. అత్యధికంగా సాగయ్యే పత్తి విత్తనాలు దొరికే పరిస్థితి లేదు. రెండు మూడు సంవత్సరాలుగా చీడపీడలను తట్టుకుని దిగుబడులు బాగా వచ్చిన రకం పత్తి విత్తనాలు దొరకట్లేదు. డీలర్లు ఇదే అదునుగా అదనపు ధర వసూలు చేస్తూ రైతుల్ని దోపిడీ చేస్తున్నారు. ఒక్కో ప్యాకెట్‌పై రూ.500పైనే అదనంగా వసూలు చేస్తుండంతో రైతులపై కోట్లాది రూపాయల భారం పడుతోంది.

- అధిక ధరకు పత్తి విత్తనాల అమ్మకం
- డిమాండున్న బ్రాండ్‌పై అదనంగా వసూలు
- రసీదుపై ఎంఆర్‌పీ • తీసుకునేది అదనం
- డీలర్ల ఇష్టారాజ్యం • నష్టపోతున్న రైతులు
- అగ్వ పేరిట కల్తీ విత్తనాలు అంటగట్టే ప్రయత్నం
- ఉమ్మడి జిల్లాలో రూ.100 కోట్ల దోపిడీ





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఖరీఫ్ సీజన్‌లో వరితో పాటు అత్యధికంగా సాగయ్యేది పత్తి పంట మాత్రమే. వర్షాధారంగా పత్తి సాగవుతుంది. వాణిజ్య పంటల్లో పత్తికి మంచి ధర లభిస్తుండడంతో ఏటేటా పత్తి సాగు పెరుగుతోంది. వరికి అకాల వర్షాల వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది. కొనుగోలు కూడా ఇబ్బందిగా మారడంతో రైతులు మెట్ట పొలాల్లో పత్తి వైపు మొగ్గుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పత్తి పంట 8.43 లక్షల ఎకరాల్లో సాగయ్యే అవకాశముందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. సంగారెడ్డి జిల్లాలో 3.46 లక్షల ఎకరాల్లో, సిద్దిపేట జిల్లాలో 4.5 లక్షల ఎకరాల్లో మెదక్ జిల్లాలో 48 వేల ఎకరాల్లో పత్తి పంట వేయనున్నారు. ఇప్పటికే రైతులు వేసవి దుక్కులు దున్నారు. వర్షాలు పడగానే విత్తనాలు విత్తుకునేందుకు విత్తనాల్ని సేకరించుకుంటున్నారు. పత్తి విత్తన డీలర్ల చుట్టు తిరుగుతున్నారు.

నాణ్యమైన విత్తనాల పేర దోపిడీ

రెండు సీజన్లల్లో వేసిన కొన్ని రకాల పత్తి విత్తనాలు కావాలని రైతులు కోరుతున్నారు. ఆ రకం విత్తనాలు వేయడం వల్ల చీడపీడలు అధికంగా ఆశించలేదని, దిగుబడులు ఆశాజనంగా వచ్చాయని రైతులు బావిస్తున్నారు. వాటినే వేసుకోవాలనే ఉద్దేశంతో రైతులు డీలర్లను ఆశ్రయిస్తున్నారు. ఎక్కువ మంది రైతులు ఒకటి రెండు రకాల కంపెనీల విత్తనాలనే అడుగుతుండడంతో వాటిని నిల్వ చేసిన డీలర్లు స్టాక్ సరిపడ లేదనే ప్రచారం చేశారు. దీంతో రైతులు సీజన్ చేజారిపోతుందనే ఆత్రుతతో విత్తనాల కోసం ఎగబడుతున్నారు. ఇదే అదునుగా బావించిన డీలర్లు, వ్యాపారులు రైతుల అవసరాన్ని ఆసరా చేసుకుని దోపిడికి పాల్పడుతున్నారు. పలాన కంపెనీ విత్తన ప్యాకెట్లు అందుబాటులో లేవని చెప్పి తిప్పుకుంటున్నారు. అవి కొన్ని ఉన్నందున అదనపు ధర ఇవ్వాల్సి వస్తుందని చెబుతున్నారు. ఒక కంపెనీకి సంబంధించిన విత్తన ప్యాకెట్‌పై ధర రూ.850 ఉండగా వాటిని రూ.1400 వరకు అమ్ముతున్నారు. రూ.900పైన ధర ఉన్న ప్యాకెట్లను అదనంగా రూ.500 తీసుకుని అమ్ముతున్నారు. రైతుల నుంచి ఒక ప్యాకెట్‌పై అదనంగా రూ.500 వసూలు చేస్తున్న డీలర్లు ఇచ్చే రసీదుపైన మాత్రం ప్యాకెట్‌పై ఉన్న ఎంఆర్‌పీ ధరనే వేస్తున్నారు. ఇదేమిటని రైతులు ప్రశ్నిస్తే అట్లయితేనే తీసుకో లేకుండా లేదంటూ దాటవేస్తున్నారు. దీంతో రైతులు అదనంగా డబ్బులు చెల్లించి తక్కువ ధరకే కొన్నట్లు రసీదులు తీసుకుంటున్నారు.

రూ.80 కోట్లపైనే దోపిడీ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాణ్యమైన, కల్తీ విత్తనాల పేరిట వంద కోట్ల వరకు దోపిడీ జరుగుతుందని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి. పత్తి సాగులో ఒక ఎరకంలో రెండు ప్యాకెట్ల విత్తనాల్ని విత్తుకోవాలి. అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల వల్ల విత్తిన విత్తనాలు వంద శాతం మొలకెత్తకపోతే తిరిగి మరో అర ప్యాకెట్ వరకు విత్తుకుంటారు. సగటున ఒక ఎకరం పత్తి సాగుకు రెండు ప్యాకెట్ల విత్తనాలు అవసరమవుతుంది. ఈ లెక్కన సంగారెడ్డి జిల్లాలో 3.46 లక్షల ఎకరాల్లో పత్తి సాగవనుంది. ఎకరానికి రెండు ప్యాకెట్ల చొప్పున 7 లక్షల విత్తన ప్యాకెట్లు కావాలి. సిద్దిపేట జిల్లాలో 4 లక్షల ఎకరాల్లో పత్తి సాగవనుంది. ఇక్కడ కూడా 8 లక్షల విత్తన ప్యాకెట్లు అవసరముంటుంది. మెదక్ జిల్లాలో 48 వేల ఎకరాలకు గాను లక్ష ప్యాకెట్లు వినియోగిస్తారు. మూడు జిల్లాల్లో కలిపి 16 లక్షల విత్తన ప్యాకెట్లను రైతులు కొనగోలు చేస్తున్నారు. కొందరు రైతులు లూస్ విత్తనాల్ని కూడా విత్తుకుంటున్నారు. అవి కల్తీ విత్తనాలు కావడంతో నష్టపోతున్నారు. నాణ్యమైన బ్రాండ్ పేరిట ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పత్తి డీలర్లు, వ్యాపారులు కలిసి రూ100 కోట్లకుపైనే రైతుల్ని దోచుకుంటున్న పరిస్థితి ఉంది.

మొక్కుబడి తనిఖీలు



కల్తీ విత్తనాల విక్రయాల్ని అరికట్టేందుకు వ్యవసాయ, విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి కల్తీ విత్తనాలు రాకుండా అరికట్టేందుకు సరిహద్దుల్లో తనిఖీలు చేస్తున్నారు. ఫర్టిలైజర్స్, విత్తన దుకాణాల్లోనూ తనిఖీలు చేస్తున్నారు. సదాశివపేటలో కల్తీ విత్తనాల గుట్టును రట్టు చేశారు. అయితే ఓపెన్‌గా నాణ్యమైన విత్తన కంపెనీల పేరిట అదనపు ధరలకు విక్రయిస్తున్న డీలర్లపై ఏలాంటి దాడులు చేయట్లేదనే విమర్శ ఉంది. రైతులకు ఎంఆర్‌పీ ధరకే రసీదు ఇస్తున్న డీలర్లు చట్టపరంగా ఎక్కడా చిక్కకుండా జాగ్రతపడుతున్నారు. రైతుల్ని నమ్మించి దోపిడీ చేస్తున్నందున కలెక్టర్ల స్థాయిలో హెచ్చరికలు చేయాలని రైతు సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

దేశానికే ఆదర్శం తెలంగాణ పథకాలు

- కొల్లూర్ పోలీస్ స్టేషన్ ప్రారంభించిన మంత్రి హరీష్‌రావు
- తెల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు

నవతెలంగాణ రామచంద్రాపురం



తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని పని చేస్తున్నాయని మంత్రి హరీష్‌రావు తెలిపారు. శనివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్‌లో నూతన పోలీస్ స్టేషన్‌ను మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే మైపాల్‌రెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రతో కలిసి ప్రారంభించారు. అనంతరం మల్లికార్జున స్వామి, బీరప్ప, విశ్వకర్మ దేవాలయాలకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకువచ్చారన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అధిక నిధులు వెచ్చిస్తున్నామన్నారు. మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు పట్టుదలతో అధికారులు, నాయకులపై ఒత్తిడి తెచ్చిప్పు పనులు పూర్తి చేసుకుంటున్నారని అన్నారు. ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ కేటాయింపు సమస్యను మంత్రి హరీష్ రావు సహకారంతో పరిష్కరించుకున్నామని తెలిపారు. ఆరు ఎకరాల విలువైన భూమిని తెల్లాపూర్ మున్సిపాలిటీకి అందించారని తెలిపారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మల్లికార్జునస్వామి, బీరప్ప, విశ్వకర్మ దేవాలయాల నిర్మాణాలకు భూమి కేటాయించడంతో పాటు దేవాలయాల నిర్మాణానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రజలకు మెరుగైన భద్రత అందించాలన్న సమన్వత లక్ష్యంతో మంత్రి హరీష్ రావు సహకారంతో కొల్లూరుకు నూతన పోలీస్ స్టేషన్ మంజూరు చేయించుకొని నేడు ప్రారంభించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. త్వరలో శాశ్వత భవన నిర్మాణానికి భూమిని కేటాయించామన్నారు. పటాన్చెరువు పట్టణంలో 300 కోట్ల రూపాయలతో నిర్మించన తలపెట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులకు అతి త్వరలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఉస్మాన్‌నగర్ పరిధిలో ఐటీ పరిశ్రమల కోసం ఇప్పటికే భూమిని సేకరించామన్నారు. త్వరగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్, మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు వివిధ శాఖల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సుపరిపాలన

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవ తెలంగాణ కొండపాక



ప్రజా సంక్షేమమే ప్రాధాన్యతగల పరిపాలనను సుపరిపాలన అంటారని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనలో ప్రజా సంక్షేమమే ప్రాధాన్యతగా ఉండే దాన్ని సుపరిపాలన అంటారని తెలిపారు. ప్రజల సంక్షేమం కేంద్ర బిందువుగా అధికారులు పనిచేస్తే సుపరిపాలన సాధ్యమవుతుందన్నారు. సుపరిపాలనలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ఎన్జీవోలు, న్యాయవ్యవస్థ, పోలీస్ వ్యవస్థ, మీడియా రంగం అన్నీ కలిసి ఉంటాయన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజా సంక్షేమం కోసం విప్లవాత్మకమైన కార్యక్రమాలను తీసుకు రావడం మూలంగా రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమైందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనతో నూతన జిల్లాలు, మండలాలు, రెవెన్యూ, పోలీస్, ఇంజనీరింగ్, వ్యవసాయ డివిజన్లు తదితర శాఖలో నూతనంగా ఏర్పాటు చేయడం మూలంగా పరిపాలనలో వికేంద్రీకరణ జరిగి అన్ని వర్గాల వారికి అన్ని ప్రాంతాల వారికి చేరువై ప్రజా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయని తెలిపారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్వేత మాట్లాడుతూ శాంతి భద్రతలు లేకపోతే అభివృద్ధి సాధ్యం కాదని చెప్పారు. ఈరోజు రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారంటే పోలీస్ వ్యవస్థ పనితీరే నిదర్శనమన్నారు. పోలీస్ శాఖ "లా అండ్ ఆర్డర్" తో పాటు ప్రజా సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరూ అనుభవించాలంటే చక్కటి పోలీస్ వ్యవస్థ అవసరమన్నారు. స్థానిక పరిపాలన వ్యవస్థ తీరును జిల్లా అదన కలెక్టర్ (లోకల్ బాడీస్) ముజామిల్ ఖాన్, రెవెన్యూ వ్యవస్థ పనితీరును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, అటవీశాఖ పాలన విధానంలో జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాస్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, పరిశ్రమలు శాఖ తదితర శాఖల వారు సుపరిపాలన వ్యవస్థల గురించి ఆయా శాఖల అధికారులు వివరించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌వీపోలిమర్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలి..

- ముగ్గురికి తీవ్ర గాయాలు
- ఒకరికి స్వల్ప గాయాలు
- భారీగా ఎగిసిపడ్డ మంటలు
- నాలుగు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బంది
- ముగ్గురి పరిస్థితి విషమం

నవతెలంగాణ - పటాన్ చెరు

పాశమైలారం పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమలో రియాక్టర్ పేలి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఘటనలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. మండలంలోని పాశం మైలారం పారిశ్రామిక వాడలో గల ఆర్.వి.పోలిమర్స్ పరిశ్రమలో శనివారం సాయంత్రం పరిశ్రమలో ఆకస్మాత్తుగా రియాక్టర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు ఎగిసి పడ్డాయి. ఆ సమయంలో అక్కడే ఉన్న రమణారెడ్డి (49), వెంకటేశ్వరరావు(49), సతీష్ (45)లకు తీవ్ర గాయాలయ్యాయి. మరో కార్మికుడు విజయ్ సింఘ్ (44)కు స్వల్ప గాయలతో బయటపడ్డాడు. సమాచారం అందుకున్న బీడీఎల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను అంబులెన్స్‌లో పటాన్‌చెరు పట్టణంలోని ధ్రువ ఆసుపత్రికి తరలించారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని 4 ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు లోకి తెచ్చారు. రమణారెడ్డిని కలిసిపోయేందుకు బయటి నుంచి వచ్చిన వెంకటేశ్వరరావు ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యాడు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పరిశ్రమ ఇన్చార్జ్ వసంత రావు ఫిర్యాదు మేరకు బిడిఎల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

స్వరాష్ట్రంలోనే సుపరిపాలన

నవ తెలంగాణ రాయపోల్



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే గ్రామాలలో సుపరిపాలన కొనసాగుతుందని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది దినోత్సవంలో భాగంగా సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంతం మొత్తం తీవ్ర అన్యాయానికి, దోపిడీకి, అణచివేతకు గురైందని సీఎం కేసీఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. స్వరాష్ట్రం ఏర్పాటుతోనే పరిపాలన సౌలభ్యం కోసం పది జిల్లాలుగా ఉన్న రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా ఏర్పాటు చేసి వాటితో పాటు కొత్తగా డివిజన్, మండలాలు, గ్రామ పంచాయతీలను ఏర్పాటుచేసి ప్రజల వద్దకు పరిపాలన తీసుకువెళ్లాడు జరిగింది. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో సులభంగా ప్రజలకు అందే విధంగా సీఎం కెసిఆర్ ముందు చూపుతో అభివృద్ధిలో దేశంలోనే ఆదర్శంగా నిలబెట్టారు. రాష్ట్రం వచ్చిన తరువాత తెలంగాణ రాష్ట్రం విప్లవత్మకమైన మార్పులు చోటు చేసుకుందన్నారు. ఎంపీడీవో మున్నయ్య, ఎంపిఓ లక్ష్మీనారాయణ, ఆర్ఐ భాను ప్రకాష్, సర్పంచులు మౌనిక రాజిరెడ్డి, శోభారాణి, స్వామి, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడి భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్



నవతెలంగాణ వెల్దుర్తి

మండల పరిధి మానేపల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు నారాయణరెడ్డికి 1984లో మండల కేంద్రంలో సర్వే నెంబర్ 216లో 10 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం కేటాయించింది. 1985 సంవత్సరంలో నారాయణరెడ్డి పేరుపై ఉన్న పది ఎకరాల భూమిని వెల్దుర్తి గ్రామానికి చెందిన కొమిరిశెట్టి రమేష్ చందర్ గుప్తా పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఈ విషయమై పలుమార్లు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, అక్కడ కూడా న్యాయం జరగకపోగా కోర్టుని ఆశ్రయించామని నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం కుటుంబ సభ్యులతో కలిసి భూమిలోనికి వెళ్లగా కోపరిశెట్టి రమేష్ చందర్ తన అనుచరులతో దాడి చేశారని తెలిపారు. అక్రమంగా తమ భూమి లోనికి వచ్చి తమపై దాడి చేశారని ఇరువురు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

జహీరాబాద్ ఆర్డీవోగా వెంకారెడ్డి బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ ఆర్డిఓగా వెంకారెడ్డి శనివారం మధ్యాహ్నం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయ సిబ్బంది నూతన ఆర్డీవోకు ఘనంగా స్వాగతం పలికారు. జహీరాబాద్ ఆర్డీవో గా విధులు నిర్వహిస్తున్న రమేష్ బాబు సిద్దిపేటకు ఆర్డిఓగా బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే హుజూర్నగర్ లో ఆర్డీవో గా విధులు నిర్వహిస్తున్న వెంకా రెడ్డి జహీరాబాద్ ఆర్డిఓ గా ప్రభుత్వం నియమించింది దీంతో శనివారం వెంకారెడ్డి బాధ్యతలు చేపట్టారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-మద్దూరు


దూల్మిట్ట మండలంలోని కొండాపూర్, కూటిగల్ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన ఇద్దరి కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండాపూర్ గ్రామానికి చెందిన మూడవత్ సోమ్లా కుటుంబానికి రూ.10 వేలు , కూటిగల్ గ్రామానికి చెందిన దాసారం బాలయ్య కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేఖ మాజీ సర్పంచులు నల్ల నిర్మల నరసింహ చారి నాయకులు నీలయ్య ఉదయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ధరకే విత్తనాల సరఫరా కేంద్రం ఎల్లుండి ప్రారంభం



నవతెలంగాణ-జహీరాబాద్

రైతులకు తక్కువ ధరకే మెరుగైన విత్తనాలను అందించాలన్న లక్ష్యంతో తమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన ఉదయం 10:30 గంటలకు జహీరాబాద్ పట్టణంలోని డి సి ఎం ఎస్ , ప్రాథమిక సహకార కేంద్రం వద్ద రైతులకు విత్తనాల సరఫరా కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తెలిపారు. రైతులు అత్యధికంగా వాడే సోయా విత్తనాలను 30 కేజీల బస్తా 36 ఎంఆర్పి ఉంటే కేవలం 2500 మాత్రమే ఈ కేంద్రం నందు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జనుము విత్తనాలు 3500 ఎంఆర్పి ఉంటే 20048 రూపాయలకే 30 కేజీల బస్తాలు అందజేయడం జరుగుతుందని ఈ యొక్క చదవకాశాన్ని జహీరాబాద్ నియోజకవర్గంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




నవతెలంగాణ 2

సంగారెడ్డి

ఆదివారం 11 జూన్ 2023

నేడు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కవి సమ్మేళనం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ శనివారం తెలిపారు. ఈ నెల 11 కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఉదయం 10 గంటలకు కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రభుత్వం సాధించిన ప్రగతి పై కవితలు ఉండా లన్నారు. కవితలు తెలుగు ,హిందీ ,ఉర్దూ భాషలలో ఉండ వచ్చని తెలిపారు.కవి సమ్మేళనంలో పాల్గొనటకు ఇదివరకు నమోదు చేసుకున్న కవులే కాకుండా,ఆసక్తి కలిగిన వారు నేరుగా నిర్ణీత సమయం లోగా కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.ఇట్టి కార్యక్రమానికి సాహిత్య అభిమానులు పెద్ద సంఖ్య లో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

గ్రూప్ వన్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి

ఈ నెల 11న జిల్లాలో నిర్వహించనున్న గ్రూప్ వన్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శరత్ తెలిపారు. శనివారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ వన్ పరీక్ష సజావుగా జరిగేలా ఆయా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. ఇచ్చిన గైడ్లెన్స్ మేరకు తూచా తప్పకుండా పాటించాలని చీఫ్ సూపరింటెంట్ లకు సూచించారు. అభ్యర్థులు ఎవరికైనా హాల్ టికెట్ పైన ఫోటో రానట్లయితే, సంబంధిత అభ్యర్థి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకుని, గెజిటెడ్ అధికారి ధ్రువీకరణ సంతకం చేసిన మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకు రావాలని, అదేవిధంగా ఇతర ఐడి ప్రూఫ్ కూడా తీసుకురావాలని సూచించారు. రూట్ ఆఫీసర్లు నిర్ణీత సమయంలో మెటీరియల్ హ్యాండ్ ఓవర్ చేయాలన్నారు. లైజన్ ఆఫీసర్లు పరీక్ష కేంద్రం ఎంట్రన్స్ లోనే హాల్ టికెట్లు, ఐడి ప్రూఫ్ లను పరిశీలించి అభ్యర్థులను లోనికి పంపాలన్నారు. నిబంధనల మేరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించని వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని, సీసీ కెమెరాలు పనిచేస్తున్నది లేనిది చూసుకోవాలని చీఫ్ సూపరింటెంట్ లకు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు పటిష్టంగా ఉండాలని పోలీస్ అధికారులకు సూచించారు. 144 సెక్షన్ అమల్లో ఉండాలని, పరీక్ష కేంద్రాలను దగ్గరలో, పరిసరాలలో గల జిరాక్స్, ఇంటర్నెట్ కేంద్రాలను మూసివేయించాలన్నారు. పరీక్ష కేంద్రం లోపల ఏఎన్ఎంను మెడికల్ కిట్ తో అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు.మరో మారు త్రాగునీరు తదితర మౌలిక వసతుల కల్పన చూసుకోవాలని తెలిపారు.రూట్ ఆఫీసర్లు అలా చేసిన కేంద్రాలకు సంబంధించిన మెటీరియల్ సరిగ్గా చూసుకొని తీసుకురావాలన్నారు. టీఎస్ పి ఎస్సీ సూచించిన మేరకు నంబరింగ్, సీటింగ్ ప్లాన్ చేసుకోవాలన్నారు. నోటీస్ బోర్డులో హాల్ టికెట్ నంబర్లు, హాల్ నెంబర్ తదితర వివరాలను ప్రదర్శించాలని, అదేవిధంగా సైన్ బోర్డ్స్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఉర్దూ మీడియం, తెలుగు మీడియం అభ్యర్థులకు వేరు వేరుగా హాల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.పరీక్ష కేంద్రంలోకి చీఫ్ సూపర్డెంట్లు, లైజన్ ఆఫీసర్లకు మినహా ఎవ్వరికి కూడా సెల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, చీఫ్ సూపర్డెంట్లు, డిఆర్వో నగేష్, సంగారెడ్డి పటాన్చెరు డి.ఎస్.పిలు,ఆర్డిఓ రవీందర్ రెడ్డి, రూట్ ఆఫీసర్లు, లైజన్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహసిల్దారులు, పాల్గొన్నారు



ఉత్తమ గ్రామ పంచాయతీగా కొత్తూరుబి

- మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సర్పంచ్ జగదీశ్వర్

నవతెలంగాణ-జహీరాబాద్



జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా జహీరాబాద్ మండలంలోని కొత్తూరు బి గ్రామ పంచాయతీని అధికారులు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శనివారం మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే మాణిక్యరావు చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ జగన్మోహన్ కు అవార్డు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ మాట్లాడుతూ తనకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తమ గ్రామంలో తూచా తప్పకుండా పాటించినందువలన తమ గ్రామ పంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక చేశారని అన్నారు ఈ సందర్భంగా జిల్లా అధికారులకు మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే మాణిక్ రావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కౌన్సిలర్ చంద్రారెడ్డికి మంత్రి హరీష్ రావు ఆత్మీయ పలకరింపు



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం: సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 9వ రోజు సుపరి పాలన కార్యక్రమానికి మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీ.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డిని మంత్రి హరీష్ రావు ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప గుడికి వడ్డే కృష్ణ విరాళం



నవతెలంగాణ-జిన్నారం: జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప గుడి నిర్మాణానికి రూ.51 వేలను విరాళంగా జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ శనివారం కమిటీ ప్రతినిధులు ఊట్ల సర్పంచ్ కొరివి ఆంజనేయులు, పట్లోళ్ల జాంగిర్ రెడ్డి, జింకల శ్రీనివాస్, వీరయ్య గురుస్వామి బృందానికి అందజేశారు. కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ ఉపాధ్యక్షుడు గంగు రమేష్ ,ఊట్ల ఉప సర్పంచ్ జింకల రవి, వార్డ్ మెంబర్ శ్రీకాంత్ ,పట్లోళ్ల మహేందర్ రెడ్డి, నందు గౌడ్, జింకల మధు, బుషి గారు శ్రీశైలం, గంగురాజు, పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యపై అవగాహన శిబిరం


నవతెలంగాణ-జహీరాబాద్: ఈ నెల 12వ తేదీ నుండి 14 వరకు పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కేతకే సంగమేశ్వర పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ కుమారస్వామి తెలిపారు. శనివారం శ్రీ సంగమేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ కోర్సుల్లో అడ్మిషన్లు పొందేందుకు, శ్రీ సంగమేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న ఆటోమొబైల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ %ి% ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ మరియు మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా శాఖల యొక్క ప్రాముఖ్యత గురించి, వివిధ కోర్సులను పూర్తి చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, పూర్తయిన తర్వాత ఉన్న ఉపాధి అవకాశాలు, మరియు బి ఈ బీటెక్ వంటి ఉన్నత విద్యకు కూడా వెళ్లే అవకాశం గురించి అవగాహన కల్పించడానికి తేదీ: 12-06-2023 నుండి 14-06-2023 వరకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు శ్రీ సంగమేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్యించనున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీ డి. కుమారస్వామి తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులందరూ ప్రోగ్రామ్‌కు హాజరు కావలని మరియు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

పురగిరి క్షత్రియ కుల సంఘం భవనానికి స్థలం కేటాయించాలని వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి : సంగారెడ్డి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పురగిరి క్షత్రియ కుల సంఘం భవనానికి స్థలం కేటాయించాలని చింత ప్రభాకర్‌కు వినతి పత్రం సమర్పించినట్లు పురగిరి క్షత్రియ కుల సంఘం నేతలు కోరారు. ఎకరం స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. చింత ప్రభాకర్ సానుకూలంగా స్పందిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురగిరి క్షత్రియ కుల సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించి భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పురగిరి క్షత్రియ జిల్లా అధ్యక్షులు హరికిషన్ , టౌన్ ప్రసిడెంట్ అంజయ్య , రిటైర్డ్ ఎస్సై అంజయ్య ,శ్రీనివాస్ , వెంకటేశం మాజీ కౌన్సిలర్ , సందీప్ , నర్సింలు, కొండల్ రెడ్డి, విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 124 కేసులు పరిష్కారం



నవతెలంగాణ -జహీరాబాద్: సత్వర న్యాయం కోసం వినియోగించుకోవాలని మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్ సూరి కృష్ణ అన్నారు. శనివారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో స్థానిక కోర్ట్ కాంప్లెక్స్ లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్ విభాగంలో 6 కేసులు, క్రిమినల్ విభాగంలో 48 కేసులు, 60 బ్యాంకు పిఎల్సీ, 3 అడ్మిషన్ కేసులు, 7 ఎక్సయిజ్ కేసులు పరిష్కారమయ్యాయి. మొత్తం రూ.66,62,180 వసూలు అయ్యాయని తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ స భ్యులతో పాటు సీనియర్ న్యాయవాదులు , ఇతర సిబ్బంది, తదితరులు ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా దశాబ్ది ఉత్సవాలు



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం కమిషనర్ రాజేంద్ర కుమార్ సమక్షంలో సుపరిపాలన దినోత్సవాన్ని మున్సిపల్ తాత్కాలిక కార్యాలయంలో ఏర్పాటు చేశారు. బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు,మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఇతర కౌన్సిలర్లతో కలిసి హాజరయ్యారు. మున్సిపాలిటీ వ్యాప్తంగా చెత్తను సేకరించే పారిశుద్ధ్య వాహనాలను అందంగా ముస్తాబు చేశారు. పూలతో అలంకరించి పూజలు చేశారు. అనంతరం కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ పాత వస్తువులను పునరుపయోగించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించడానికి రీ థింక్ డే కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతోందని, ప్రజలు తాము వినియోగించిన పుస్తకాలు, దుస్తులు, ఎలక్ట్రిక్ పరికరాలు, బొమ్మలు, పాత వస్తువులు, బూట్లు, చెప్పులు వంటివి ఆ సెంటర్లకు డొనేట్ చేయాలని కౌన్సిలర్ చంద్రారెడ్డి కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నీహారిక, గోపాలమ్మ, రాధ, చంద్రయ్య, మున్సిపల్ ఆర్వో శ్రీధర్ , శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, మెప్మా, అంగన్వాడి, మున్సిపల్ సిబ్బంది మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కన్వీనర్‌గా అబ్రహం మాదిగ

నవతెలంగాణ-జహీరాబాద్

మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కన్వీనర్‌గా అబ్రహం మాదిగను నియమిస్తూ మందకృష్ణ మాదిగ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మంద కృష్ణ మాదిగ జాతి చిరకాల వాంఛ అయిన వర్గీకరణ ఉద్యమంలో క్రమం తప్పకుండా పాల్గొంటూ, ఉద్యమ కార్యాచరణను తుచా తప్పకుండా పాటిస్తూ, అన్ని కార్యక్రమాలను అకుంఠిత దీక్షతో పాటించడం జరిగిందని భావిస్తూ జహీరాబాద్ ఎమ్మార్పియస్ నియోజకవర్గ ఇంచార్జి అయిన అబ్రహం మాదిగను సంగారెడ్డి జిల్లా ఎం.ఎస్.పి కన్వీనర్‌గా నియామకం చేశారు. తన పనితనంపై నమ్మకంతో జిల్లా బాధ్యతలను అప్పగించిన మందకృష్ణ మాదిగ, మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జీ ఎం.ఎస్.పి మల్లిగారి యాదగిరికి కృతజ్ఞతలు తెలియజేశారు.


ఫిష్ ఫెడరేషన్ చైర్మన్ రవీందర్‌కు సన్మానం



నవతెలంగాణ-జిన్నారం

రాష్ట్ర ఫిష్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్‌ను జిన్నారం మండల యువ నాయకుడు ఊట్ల మత్స్య చైర్మన్ సుంకర బోయిన మహేష్ బృందం శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో ప్రత్యేకంగా కలిసిన సందర్భంలో సన్మానించారు. మర్యాదపూర్వకంగా కలిసిన నేపథ్యంలో మత్స్యకారులకు సంబంధించిన వివిధ అంశాలపై కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

ఎల్ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ -రాయికోడ్

రాయకోడ్ గ్రామానికి చెందిన వడ్ల అంబిక భర్త వడ్ల లక్ష్మణ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యం బారినపడి నిమ్స్ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతోంది. తెలుసుకున్న ఎమ్మెల్యే వైద్య ఖర్చుల నిమిత్తం రెండు లక్షల ఎల్ఓసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్ వడ్ల మోహన్, అనిల్ చారి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన వెంకటేశంగౌడ్



నవతెలంగాణ-జిన్నారం

తెలంగాణ రాష్ట్ర మంత్రి, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీ రామారావు వెంకటేశం గౌడ్ ను ఆత్మీయంగా పలకరించారు.

మత్స్యకారుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు

- మత్స్యసహకార సంఘాల ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్

నవతెలంగాణ-సంగారెడ్డి

మత్స్యకారుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని మత్స్యసహకార సంఘాల ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని డిఆర్డిఏ వెలుగు ఆఫీస్లో ప్రభుత్వ మత్స్యశాఖ అధికారులు ఏడి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్ ముగింపు వేడుకలకు తెలంగాణ రాష్ట్ర మత్స్యసహకార సంఘాల ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంగం అధ్యక్షులు పులిమామిడి రాజన్న పిట్టల రవీందర్ ని డప్పు వాయిద్యాలతో గజమాల వేసి భారీ ర్యాలీగా ఘన స్వాగతం పలికి జిల్లా ముదిరాజ్ సంగం భవనంలో వారికీ ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ ఈ రోజు పిట్టల రవీందర్ అన్న కి తెలంగాణ రాష్ట్ర మత్స్యసహకారసంఘాల ఫెడరేషన్ చైర్మన్ గా అవకాశం ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని సాటి ముదిరాజ్ జాతి బిడ్డగా ఎంతో గర్వంగా ఉందని ఇట్టి విషయంపై కెసిఆర్ కి యావత్ ముదిరాజ్ జాతి తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లొ ఉన్నటువంటి బీసీ డీ నుండి బీసీ ఏ కు వచ్చే విధంగా కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్లాలని పెండింగ్ లొ ఉన్నటువంటి మత్స్య పారిశ్రామిక సంఘాల సభ్యత్వల విషయం లో అధికారుల ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ పిట్టల రవీందర్ మాట్లాడుతూ ఈ రోజు సంగారెడ్డి జిల్లా కేంద్రంలొ ఏర్పాటు చేసినటువంటి ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కెసిఆర్ ఆధ్వర్యంలో మత్స్యకారుల అభివృద్ధి కొరకై అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని ఉచిత చేపపిల్లల పంపిణి , మత్స్యకారుల కొరకు మార్కెటింగ్ సౌకర్యర్థం %ఐం% టీవీఎస్ మోపెడ్ లు , డీసీఎం లు మత్స్యకారుల కొరకు 5లక్షల ఇన్సూరెన్స్ లాంటి ఎన్నో ప్రవేశ పెట్టారని ప్రతి ఒక్కరు చేపలు తినాలని చేపలు తినడం వలన దాదాపు 18 రకాల ఆరోగ్య సమస్యలు దరిచేరవని అని అన్నారు. తెలంగాణలో దాదాపు 5600 మత్స్య సొసైటీలు ఉన్నాయని అందులో దాదాపు 4.75లక్షల మందికి సభ్యత్వలు కలిగి ఉన్నాయని



ఇంకా సభ్యత్వలు పెంచావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. త్వరలో మత్స్యకారుల సమస్యల కొరకై రాష్ట్ర మత్స్యశాఖ ఆఫీస్ లొ ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ మొదలుపెడుతున్నామని తెలియజేశారు. డిఆర్డిఏ ఆఫీస్ లొ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ లొ ముగింపు కార్యక్రమంలొ పాల్గొని మత్సకారులు ఏర్పాటు చేసినటువంటి వివిధ స్టాళ్లను జిల్లా ఏడి సతీష్ రెడ్డి పులిమామిడి రాజు కలిసి స్టాళ్లను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల చైర్మన్ పిట్టల రవీందర్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు మందుల వరలక్ష్మి,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాసనపల్లి నారాయణ , బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, గుండు వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.

బడి బాట సరే? టీచర్ల భర్తీ సంగతేంటి?

- టీపీసీసీ నాయకులు వై.నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్

బడిబాట సరే ఉపాధ్యాయుల భర్తీ ఎప్పుడు చేస్తారని టిపిసిసి నాయకులు వై నరోత్తం అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాలలు ప్రారంభమవుతున్నా ఇంత వరకు కూడా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనేలేదన్నారు. నియోజకవర్గంలో ఉర్దూ, తెలుగు మీడియం మొత్తం సుమారు 300 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు. ఇందులో 1250 మంది టీచర్లు పని చేస్తుండగా సుమారు 300 వరకు ఖాళీలున్నాయన్నారు. పాఠశాలల్లో స్వీపర్లు, అటెండర్ లు పి ఈ టి లు అసలే లేరన్నారు. పాఠశాలల్లో సరైన మరుగు దొడ్లు లేవన్నారు. మధ్యాహ్న భోజనం వంట గదులు లేవన్నారు. మధ్యాహ్న భోజనం నిర్వహించే వారికి సకాలంలో బిల్లులు కూడా చెల్లించడం లేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం బడి బాట అని ఉత్సవాలు చేయడం కేవలం ప్రచారానికే పరిమితం తప్ప కొత్తగా ఓరగబెట్టిందేమీ లేదన్నారు. పాఠశాలల్లో టీచర్ల ఖాళీలను భర్తీ చేయకుండా , పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించకుండా ఆర్భాటం చేయడం చూస్తే ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ విద్యను ప్రోత్సహించేందుకు కుట్ర చేస్తున్నట్లు అర్థం అవుతున్నదన్నారు. 2017 లో డీఎస్సీ వేసింది ఇప్పటి వరకు అసలే లేదన్నారు. మన ఊరు మన బడిలో భాగంగా పాఠశాలల్లో రిపేర్లు చేసింది లేదన్నారు. కొత్తగా నిర్మించింది లేదన్నారు. ప్రభుత్వం కేజీ టూ పీజీ విద్య ఉచితం అన్నారు ఇప్పటికి అది అమలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తే సహించేది లేదన్నారు. వెంటనే ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులను కల్పించి, డీఎస్సీ ప్రకటించి ఉపాధ్యాయ పోస్ట్ లను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, మహ్మద్ యూసుఫ్, బి.మోహన్ రెడ్డి, శ్రీకాంత్, పాల్గొన్నారు.



ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలి

- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శశాంక్

నవతెలంగాణ-పుల్కల్

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తూ పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శశాంక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు ఇస్తున్న ప్రాధాన్యత ప్రభుత్వ పాఠశాలలకు ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. అలా చేయకుండా ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన కనీస మౌలిక వసతులు కల్పించి వారికి మెరుగైన విద్య అందించాలన్నారు. ఈనెల 12 నుండి ప్రారంభమయ్యే పాఠశాలలు కళాశాలలో విద్యా నిర్వచించే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల కళాశాలలో మంచినీటి వసతి, మరుగుదొడ్లు, క్రీడా ప్రాంగణాలు, క్రీడా సామగ్రి తదితర వాటిని కల్పించి ప్రతి పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చూడాలన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇటీవల విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాలలు పుట్టుకొస్తున్నాయని, ఆ పాఠశాలలను వెంటనే మూయించాలన్నారు. కొందరు ప్రైవేటు పాఠశాల కళాశాల యజమాన్యాలు విద్యార్థుల నుండి విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తున్నాయన్నారు. ఆలాంటి పాఠశాల కళాశాల యజమాన్యాలపై ఉక్కు పాదం మోపాలన్నారు. రాబోయే రోజుల్లో పరిస్థితి ఇలాగే కొనసాగితే నిరుపేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. అంతేకాకుండా పాఠశాల కళాశాలల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్య పూరిత వైఖరి వీడి నిరుపేద విద్యార్థులకు తగిన న్యాయం చేయాలన్నారు, లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహి స్తామని ఆయన హెచ్చరించారు. నిరుపేద విద్యార్థుల కోసమే తమ సంఘం పనిచేస్తుందన్నారు విద్యార్థులకు ఏ కష్టం వచ్చినా తమ సంఘం విద్యార్థులకు అండగా ఉంటుందన్నారు.



వీరాంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపనకు విరాళం

నవతెలంగాణ-అమీన్ పూర్

అమీన్‌పూర్ మండలం పటేల్ గూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వీరాంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్టాపన ఏర్పాటుకు నీలం మధు ముదిరాజ్ 2 లక్షల రూపాయలు విరాళంగా అందించారు. అంగరంగ వైభవంగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో శనివారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలకు ఎల్లప్పుడూ నేను అందుబాటులో ఉంటానని తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్ గారిని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పటేల్ సుధాకర్ , ఆలయకమిటీ చైర్మన్ రాకేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రవీణ్ మెతుకు , ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ , మహేష్ పటేల్ , భాస్కర్ బాచి , రమేష్ , వెంకట కృష్ణ , శ్రీనివాస్ సకినాల శ్రీనివాస్ మంద హనుమంత్ రెడ్డి, విష్ణు రెడ్డి, రాజు, పటేల్ వినోద్, పటేల్ రాము, వినోద్, రాజు గౌడ్ , కృష్ణ , అశోక్, నరేష్, సంతోష్, రమణ, చందు గ్రామ పెద్దలు, ప్రజలు, యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందించిన మన సమాజం ఫౌండేషన్

నవతెలంగాణ- సదాశివపేట

సదాశివపేట పట్టణ మండల పరిధిలోగల పాఠశాల, కళాశాలలో విద్యను అభ్యసిస్తూ మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థులను శనివారం సదాశివపేట పట్టణంలో ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. మన సమాజం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మడుపతి మహేష్ స్వామి. మన సమాజం విద్యార్థి అభినందన ప్రతిభ పురస్కారాలు 2023 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సదాశివపేట మండల విద్యాధికారి అంజయ్య, సదాశివపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ హాజరయ్యారు. ప్రతిభ కనబరిచిన పదో తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ విద్యార్థులను శాలువాతో సన్మానించి మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో మన సమాజం ఫౌండేషన్ ఉపాధ్యక్షులు మఠం రాచన్న స్వామి, ప్రధాన కార్యదర్శి జే. వినోద్ కుమార్, కోశాధికారి సంతోష్ కుమార్, గౌరవ సలహాదారులు చక్రేశ్వర్, శ్రీనివాస్, కరుణాకర్, రవీందర్, హరీష్ కుమార్, మల్లికార్జున్ శ్రీనివాస్, విజయ్ కుమార్, కేదార్నాథ్, యాదగిరి, శివప్రసాద్, మల్లేశం, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



బీసీ సంక్షేమ పథకాన్ని అన్ని వర్గాలకు వర్తింపజేయాలి


- అందోల్ నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మల్లేష్ పటేల్

నవతెలంగాణ పుల్కల్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అన్ని వర్గాలకు సమయ న్యాయం చేస్తామన్న ప్రభుత్వ హామీలు ఏమయ్యాయని మున్నూరు కాపు సంఘం ఆందోల్ నియోజకవర్గం అధ్యక్షులు మున్నూరు మల్లేష్ పటేల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక కులాలు ఉన్నప్పటికీ కేవలం ఎస్సీ ఎస్టీ బీసీ కులాల చేతి వృత్తుదారులకు లక్ష రూపాయల రుణాలు మంజూరు చేస్తున్నట్లు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. బీసీ కులాలలో మున్నూరు కాపులు మైనార్టీలు ఆయా రంగాలైన చేతివృత్తులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు వీరు బీసీ సంక్షేమ పథకాలకు అర్హులు కాదా? కేవలం నాయి బ్రాహ్మణులకే బీసీ సంక్షేమ పథకాలు అమలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన మండిపడ్డారు. కొన్ని వర్గాలకే సంక్షేమ పథకాలు అమలు చేయడం వెనుక ఆంతర్యం ఏమిటో ప్రభుత్వ మే చెప్పాలన్నారు. మున్నూరు కాపులు మైనార్టీ కులాలకు కూడా సంక్షేమ పథకాలు అందజేయాలన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత తమ బతుకులు మారుతాయని ఎన్నో ఆశలు పెట్టుకున్న మున్నూరు కాపులకు మైనారిటీలకు ఎక్కడ చూసినా తీవ్ర అన్యాయమే జరుగుతుందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్నూరు కాపులకు మైనారిటీలకు లక్ష రూపాయల పథకాన్ని అందేలా చూడాలన్నారు. లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు.



నవతెలంగాణ
మెదక్
ఆదివారం 11 జూన్ 2023



దివ్యాంగులకు 50 శాతం రాయితీతో బస్ పాస్‌లు



నవతెలంగాణ-నార్సింగి : మండల కేంద్రంలోని నార్సింగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచందర్, అసిస్టెంట్ మేనేజర్ వీరబాబుల ఆదేశానుసారం అర్హులైన దివ్యాంగులకు 50% రాయితీ బస్సు పాసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది ప్రభాకర్, బాబు సింగ్‌లు మాట్లాడుతూ దివ్యాంగులకు సహాయార్థం 50 శాతం రాయితీతో కూడిన బస్ పాసులు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అందజేస్తుందన్నారు. మానసిక వికలాంగులకు, గుడ్డివారికి 50% రాయితీ పాస్‌తో పాటు ఒక సహాయకునికి పాసును, మిగతా రకాల దివ్యాంగులకు మాత్రమే ఈ పాసులు అందిస్తున్నారన్నారు. ఈ పాసులతో దివ్యాంగులు తెలంగాణ రాష్ట్రం మొత్తంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకు అయినా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ వంటి బస్సులలో టికెట్‌పై 50 శాతం రాయితీతో ప్రయాణించొచ్చు అన్నారు. కేవలం రూ.50ల నామమాత్రపు రుసుమును తీసుకొని ఈ పాసులు అందిస్తున్నారన్నారు. గత సంవత్సరం 18 మే నాడు కూడా నార్సింగిలో క్యాంపు నిర్వహించగా అప్పుడు 21 పాసులు, శనివారం జరిగిన క్యాంపులో 30 పాసులు జారీ చేయడం జరిగిందన్నారు. రామాయంపేట బస్టాండ్‌లో ప్రతిరోజు దివ్యాంగుల పాసులు, అన్ని విధాలైన పాసులను రోజూ జారీ చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు మృతి



బూరుగుపల్లిలో విషాద ఛాయలు

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడి ఉపాధ్యాయురాలు కవిత (35) శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం కవిత తన భర్త జవహర్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై ఎల్లారెడ్డిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స కోసం వెళుతుండగా నిజాంసాగర్ సమీపంలోని బొగ్గు గుడిసె వద్ద స్పీడు బ్రేకర్ వద్ద వాహనంపై నుంచి జారిపడిందన్నారు. వెంటనే ఎల్లారెడ్డిలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించే లోపు మృతి చెందిందని వారు తెలిపారు. మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు. బూరుగుపల్లిలో అంగన్వాడి ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ అందరితో కలుపుగోలుగా ఉండే కవిత హఠాత్తుగా మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శనివారం సాయంత్రం స్వగ్రామంలో ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. ఆమె మృతి పట్ల గ్రామ సర్పంచ్ సరిత మల్లేశం అంగన్వాడి ఉపాధ్యాయులు పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

వడ్ల పైసలు వేసేది ఎప్పుడు?



- రైతుబంధు పడలే వడ్ల పైసలు పడలే
- వానాకాలం వ్యవసాయానికి విత్తనాలు కొనేది ఎట్లా?
- వెంటనే వడ్ల పైసలు వేయాలని రైతుల వేడుకలు

నవతెలంగాణ-నిజాంపేట : తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన వడ్లను తూకం చేసి చాలా రోజులవుతున్నప్పటికీ రైతుల ఖాతాలో వడ్ల పైసలు పడలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఋతుపవనాలు కేరళ తీరం దాటినందున చల్లటి గాలులు వీస్తున్నందున వర్షాలు పడే అవకాశం ఉంది. విత్తనాలను ఎరువు లను కొనాలంటే చేతిలో డబ్బులు లేవని ప్రభుత్వం వెంటనే వడ్ల పైసలు వేయా లని మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని గ్రామాలలోని రైతులు వడ్లనూ తూకం చేసి చాలా రోజులవుతున్నందున నేటికీ రైతుల ఖాతాలో వడ్ల పైసలు పడలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం రైతుబంధు పైసలు కూడా రాలేదని రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో వేసినట్లయితే విత్తనాలు ఎరువుల బస్తాలు కొంటామంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వడ్ల పైసలను వెంటనే రైతుల ఖాతాలో వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు

వడ్ల పైసలు వెంటనే రైతుల అకౌంట్లో వేయాలి

ముత్యాల మధుసూదన్ రెడ్డి , రైతు కే. వెంకటాపూర్

వడ్లను ప్రభుత్వానికి తూకం చేసి చాలా రోజులవుతు న్నందున ఇప్పటికీ రైతుల ఖాతాలో వడ్ల పైసలు పడలేదని ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాలో వడ్ల పైసలు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. కనీసం రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో వేసినట్లయితే వాటి ద్వారానైనా విత్తనాలను ఎరువు బస్తాలను కొనుగోలు చేసు కుంటామంటాం. వడ్లు కాంట పెట్టిన వారం రోజుల లోపల డబ్బులను రైతుల అకౌంట్లో వేస్తామని ప్రభుత్వం చెప్పున్నది. ఇప్పటికీ రైతుల అకౌంట్లో డబ్బులు లేవు ప్రభుత్వం స్పందించి వెంటనే వడ్ల పైసలు రైతుల అకౌంట్లో వేయాలి.

చెరువులోకి దూకి యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-చేగుంట

ఆర్థిక ఇబ్బందులు, మరొకపక్క సంతానం కలగలేదని భార్యతో గొడవపడి ఓ వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేగుంట మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై ప్రకాష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలానికి చెందిన ఈప్తి ఎల్లయ్య (30)కు సునీత అనే అమ్మాయితో వివాహం జరిగింది. వీరిద్దరూ కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. పెళ్లై పదేళ్లు గడుస్తున్నా పిల్లలు కలుగకపోవడంతో, ఆర్థిక ఇబ్బందులు, పిల్లలు లేకపోవడంతో భార్య భర్తలు తరచూ గొడవపడేవారు. శుక్రవారం రాత్రి కూడా భార్య సునీతతో పిల్లలు కలగడం లేదని, ఆర్థిక ఇబ్బందులపై గొడవ పడి ఎల్లయ్య బైక్ తీసుకుని ఇంట్లోంచి వెళ్లిపోయాడు. ఈ నేపథ్యంలో ఎల్లయ్య కోసం వెతకగా చేగుంట ఊర చెరువు వద్ద అతని బైక్, చెప్పులు లభించాయి. దీంతో చెరువులో ఎల్లయ్య కోసం గాలించారు. చివరగా ఎల్లయ్య మృతదేహం లభించడంతో చేగుంట పోలీసులకు ఫిర్యాదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రకాష్ గౌడ్ తెలిపారు.

మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే రూ.1000 పించన్ పెంపు



మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే వికలాంగులకు వెయ్యి రూపాయల పెన్షన్ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెంచడం జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రవి మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వికలాంగుల ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రూ.6000ల పెన్షన్ పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేయడంతో సీఎం కేసీఆర్ దిగివచ్చి వేయి రూపాయల పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదిగ సంజీవ్ మాదిగ, జయరాజ్ మాదిగ, మొండి పద్మారావు మహిళా అధ్యక్షురాలు దుర్గా హావేలి ఘణపూర్ మండలం నాయకులు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం




ఎంపీడీవో గణేష్ రెడ్డి

నవతెలంగాణ-కొల్చారం : మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోని ఎంపీపీ సమావేశ మందిరంలో ఈనెల 12న సోమవారం ఉదయం11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గణేష్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో పాల్గొనాలని సూచించారు.

దళిత బంధు పేరుతో మోసం చేస్తున్న బీఆర్ఎస్

నవతెలంగాణ-నిజాంపేట : రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పేరుతో దళితులను పూర్తిగా మోసం చేస్తుందని మండల మాలమహానాడు అధ్యక్షుడు బండారి చంద్రయ్య అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 10 నుంచి 13 మంది వరకు దళిత కుటుంబాలు ఉండే గ్రామాన్ని ఎంపిక చేసి దళిత బంధు ఇస్తున్నారు తప్ప అందరికీ ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని దళితులందరికీ దళిత బంధు ఇస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నారు తప్ప దళితులందరికీ దళిత బంధు ఇవ్వడం లేదన్నారు. దళితులకు సాయం చేసేది గోరంతా అయితే ప్రచారం చేసుకునేది కొండంత దళిత జాతి పేరు చెప్పుకొని ప్రభుత్వాలు ఇంకా ఎన్ని సంవత్సరాలు మోసం చేస్తాయని మండిపడ్డారు. నియోజకవర్గానికి 1100 మందికి దళిత బంధు ఇస్తామని ప్రకటించి దాదాపు 5 నెలలు అవుతున్నా ఇప్పటికీ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. బీసీ లందరికీ కుల వృత్తుల వారికి ఏ విధంగా ప్రభుత్వం పథకాలను అందిస్తుందో అదే మాదిరిగా దళితులందరికీ దళిత బంధు అందజేయాలని డిమాండ్ చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో దళిత ఓట్లు కీలకం కానున్నాయని ఆయన పేర్కొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-దుబ్బాక రూరల్ : చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దుబ్బాక మండలం పద్మశాలి గడ్డలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై బత్తుల మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం పద్మశాలి గడ్డకు చెందిన మ్యాదరి నాగభూషణం (55) గ్రామంలో వ్యవసాయం చేస్తూ భార్య, ముగ్గురు పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో మూడేళ్ల కాలవ్యవధిలో ఇద్దరు పిల్లల వివాహాలు జరిపించడంతో పాటు, కుటుంబ అవసరాల కోసం కొంత అప్పులు చేశాడు. దీంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక తనలో తాను బాధపడేవాడు. శుక్రవారం గ్రామ శివారులోని వడ్డెర కాలనీ సమీపంలో ఉన్న చింతచెట్టు వద్ద పురుగుల మందు తాగి పడిపోయాడు. వెంటనే గుర్తించిన స్థానికులు వారి కుటుంబీకులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు అతన్ని చికిత్స కొరకు దుబ్బాక వంద పడకల ఆసుపత్రికి, అక్కడి నుంచి సిద్దిపేట జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి నాగభూషణం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శవపరీక్ష నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. మృతుని భార్య దేవలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కార్యాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సతీష్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం సమీపంలో శనివారం ఆర్ అండ్ బి ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయాన్ని శనివారం హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆర్ అండ్ బి జాతీయ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, జెడ్పిటిసి భూక్య మంగా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, కౌన్సిలర్లు బోజు రమాదేవి రవీందర్, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సుపరిపాలన



- ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్ రూరల్

స్వరాష్ట్రం సిద్ధిస్తేనే ప్రజలకు చక్కటి పాలన అందిస్తామని 2001 లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మదిలో ఒక దృఢసంకల్పం ఏర్పరచుకొని రాష్ట్రం సిద్ధించిన తరువాత అందరి ఆలోచనలకు అనుగుణంగా జిల్లాల పునర్విభజనతో సుపరిపాలన అందిస్తున్నారని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ అత్యంత పారదర్శకమైన సుపరిపాలన అందించుటకు వివిధ శాఖలను పునర్వ్యవస్థీకరించి, సిబ్బందితో పాటు అధికారాలు, అవసరమైన నిధులు అందజేస్తూ బలోపేతం చేసిందని అన్నారు. ఆన్‌లైన్ విధానం ద్వారా ఏకగవాక్ష పద్ధతిలో గడువులోగా అనుమతులిస్తూ ఒక్క పైసా ఖర్చు లేకుండా ప్రజలకు చేరువలో ఉంటూ సమర్థవంతమైన సేవలందిస్తున్నదన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో నర్సాపూర్ శాసనసభ్యులు మదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శినిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంగా ఉన్నప్పుడు వివిధ పనుల నిమిత్తం వ్యయ ప్రయాసాలకోర్చి వెళ్లినా కొన్ని సార్లు పనులు అయ్యేవి కావని , కానీ నేడు నూతనంగా మెదక్ జిల్లా ఏర్పాటుతో పాటు రెండు రెవెన్యూ డివిజన్లు, 3 మునిసిపాలిటీలు, 6 మండలాలు, 157 గ్రామా పంచాయతీల ఏర్పాటు ద్వారా ప్రజలకు మరింత చేరువై సుపరిపాలన అందించుటకు, మానిటరింగ్ చేయుటకు సుళువైందని అన్నారు. అన్ని కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా నిర్మించిన సమీకృత నూతన కలక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయ భవనాలను త్వరలో ప్రారంభించుకోబోతున్నామని, తద్వారా వివిధ కార్యాలయాలలో పనులు నిమిత్తం వచ్చే ప్రజలకు ప్రయాస తప్పుతుందన్నారు. నర్సాపూర్ శాసనసభ్యులు మదన్ రెడ్డి మాట్లాడుతూ బండికి రెండు చక్రాల్లా అభివృద్ధి, సంక్షేమంలో ప్రభుత్వం దూసుకెళుతున్నదన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రజలకు చేరువలో మానవీయ కోణంలో పారదర్శకంగా సేవలందిస్తున్న ప్రభుత్వం ఉత్తమమని, ఆ దిశగా తెలంగాణా ప్రభుత్వం ప్రజలకు చేరువలో సుపరిపాలన అందిస్తూ మన్ననలు పొందుతున్నదన్నారు. ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ రాష్ట్రం, దేశం అభివృద్ధి శాంతిభద్రతలపై ఆధారపడి ఉంటుందని, శాంతిభద్రతలు అదుపులో ఉంటె అభివృద్ధి వికసిస్తుందన్నారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బతి జగపత్, మునిసిపల్ చైర్మన్ చంద్ర పాల్, బొంది రవీందర్ గౌడ్, వివిధ మండలాల అధ్యక్షులు శేరి నారాయణ రెడ్డి, హరికృష్ణ,సిద్ది రాములు, వినోద, జెడ్పిటిసి కృష్ణ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుపరిపాలన దినోత్సవం





నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఎంపీడీఓ ఆనంద మేరి అధ్యక్షతన జరిపిన ఈ కార్యక్రమంలో మండలంలో నూతనంగా ఏర్పడిన పంచాయితీలు సంకాపూర్ తండా, నర్సంపల్లి పెద్ద తండా, భీంరావు పల్లిల ప్రజాప్రతినిధులు, పంచాయతీ సెక్రటరీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో ఎంపీడీవో నూతన పంచాయతీల ప్రజా ప్రతినిధులు 2014 నుంచి నేటి వరకు కొత్త పంచాయతీల ఏర్పాటుతో జరిగిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా భీంరావు పల్లి వార్డు సభ్యుడు బోయిని భూషణం మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు కావడం వలన ఆయా గ్రామాలలో చాలా అభివృద్ధి జరిగిందన్నారు. భీంరావు పల్లి లో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు, డంపింగ్ యార్డ్ నిర్మాణం, వైకుంఠ ధామం, పల్లె ప్రకృతి వనం, హరిత హారం కింద చెట్లను, మొక్కలను నాటడం, సీసీ రోడ్లు లాంటి అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద మేరీతో పాటు ఎంపీఓ సతీష్, వైస్ ఎంపీపీ సుజాత శంకర్, ఎంపీటీసీ సత్యనారాయణ, నూతన గ్రామ పంచాయతీ లైన సంకాపూర్ తండా సర్పంచ్ నేనావత్ భూ లక్ష్మి, నర్సంపల్లి పెద్ద తండా సర్పంచ్ క్షత్రియ నాయక్, భీంరావు పల్లి సర్పంచ్ కాపు ఎల్లమ్మ, వార్డు సభ్యుడు బోయిని భూషణం, పంచాయతీ సెక్రెటరీలు, వివిధ గ్రామాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలో శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు ఆధ్వర్యంలో సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజలకు అనుసంధానంగా ఉండే విధంగా నూతన జిల్లాలు మండలాలతో పాటు నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కి దక్కుతుందన్నారు. మండలంలో చిన్న గ్రామ పంచాయతీలకు కృషి చేసిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బాల్‌రెడ్డి, సురేష్, టీఆర్ఎస్ నాయకులు కిష్టారెడ్డి, రెడ్డిశెట్టి రవీందర్, నాయిని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌దే అధికారం

- మెదక్ జిల్లాలో పది స్థానాలు గెలుస్తాం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

రాబోయే ఎన్నికలలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి జన్మదిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మెదక్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో బర్త్‌డే కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ అసెంబ్లీ సీటు ఈసారి ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కోసం ఎల్లవేళలా పనిచేస్తారని తెలిపారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి వంద సంవత్సరాల పార్టీకి జిల్లా అధ్యక్షులు అయినందుకు గర్వపడుతున్నానని, నమ్మక ద్రోహం చేసే వంశం కాదన్నారు. ప్రతి గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, కష్టపడితే కాంగ్రెస్ జెండా నియోజకవర్గంలో ఎగరవేయడం ఖాయమని అని తెలిపారు. అనంతరం హవేలి ఘనపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మామిళ్ల ఆంజనేయులు, మండల అధ్యక్షులు శ్రీనివాస్, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు మంజుల సిద్దగిరి గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శ్యామ్ రావు, పల్లె జితేందర్ గౌడ్, రమణ, కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రాములు, శ్రీనివాస్ గౌడ్, రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇప్పటికైనా బస్ షెల్టర్ కట్టిస్తాం



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలో బస్ షెల్టర్ లేక ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న మాట వాస్తవమని వెంటనే నిజాంపేట బస్టాండ్ పనులు మొదలు పెట్టాలని మైనంపల్లి రోహిత్ రావు వర్గం యువ నాయకుడు జాల శ్రీకాంత్ అన్నారు. గత రెండు నెలల క్రితమే ఏసీతో కూడిన బస్సు షెల్టర్ కట్టిస్తామని చెప్పినప్పటికీ కొందరు అడ్డు తగలడంతో బస్ షెల్టర్ కట్టించలేకపోయామన్నారు. పద్మా దేవేందర్ రెడ్డి వర్గం బస్టాండ్ కట్టిస్తామని చెప్పి ఇప్పటివరకు ఎందుకు కట్టడం లేదో నిజాంపేట గ్రామ ప్రజలకు చెప్పాలన్నారు. వారం రోజుల లోపల బస్టాండ్ పనులు మొదలు పెట్టకుంటే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా భూమి పూజ చేసి బస్ షెల్టర్ నిర్మించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో ఎక్కడా లేని విధంగా ఆధునిక పద్ధతులతో ఏసీ తో కూడిన బస్సు షెల్టర్, అటాచ్డ్ బాత్రూం, వాటర్ ట్యాంకు, అన్ని సౌకర్యాలతో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రజల సౌకర్యార్థమే మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ పని చేస్తుందన్నారు. మండలంలో ఏ గ్రామంలో సమస్యలు ఉన్న మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే నిజాంపేట, నస్కల్, కె వెంకటాపూర్ నగరం, గ్రామాలలో నీటి సౌకర్యం కోసం బోర్లు వేయించడం జరిగిందన్నారు. భర్తలను కోల్పోయి చిన్నపిల్లలతో ఉన్న కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఫిక్స్ డిపాజిట్ చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. మైనంపల్లి రోహిత్ రావు చేస్తున్న సేవలను మండలంలోని ప్రజలు అభినందిస్తున్నారన్నారు. ఈ మంచి అవకాశాన్ని మండలంలోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఘనంగా కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-పాపన్నపేట

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ఏడుపాయల కమాన్ వద్ద ఆయనకు భారీ గజమాల వేసి పూల వర్షం కురిపించారు అనంతరం కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద నాయక్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప ఆధ్వర్యంలో ఏడుపాయల కమాన్ నుంచి ఘనపూర్ వరకు భారీ బైక్, కారు ర్యాలీ నిర్వహించారు. ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, నాయకులు ఖలిమియా, ఆకుల శ్రీనివాస్, రమేష్ గౌడ్, రాజశేఖర్,, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలో శనివారం బీరప్ప ఆలయం వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు భారీ కాన్వాయ్ మధ్య ఏడుపాయల వన దుర్గ మాత ఆలయం వద్దకు సుమారు 400 మంది కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు లింగంగౌడ్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, ఉపాధ్యక్షులు జిట్టి మారుతి, పట్టణ అధ్యక్షులు నసిరుద్దీన్, మధుసూదన్ రెడ్డి, చింతల స్వామి, ముత్యాల మధుసూదన్ రెడ్డి, ఆకుల బాలయ్య, రామావత్ వినోద్, మహమ్మద్ మసూద్ అలీ, సులేమాన్, నరేందర్, శ్యామల మహేష్, జాల రవి, భూమా గౌడ్,కాకి రాజయ్య, చింతల స్వామి, సిద్ధ రాములు, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నారా గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.



జన్మదిన వేడుకలకు తరలిన నాయకులు

నవతెలంగాణ-నార్సింగి

మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనాపూర్ మండలం లోని ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున వేడుకలకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో కంఠారెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికారంలో వస్తుందన్నారు. అధికారంలోకి రాగానే పేద బడుగు బలహీన వర్గాలకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని, ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ, పేదలకు ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల ఆర్థిక సహాయం లాంటి కార్యక్రమాలు అనేకం చేపడతామన్నారు. మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా డీసీసీ నాయకుడు యాదగిరి యాదవ్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కేశవులు, ఎస్టీ సెల్ మండల నాయకుడు శంకర్ నాయక్, గోపాల్ నాయక్, కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.. జైనదేవాలయం

- సెంటిమెంట్‌గా భావిస్తున్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-కొల్చారం

మండల కేంద్రం కొల్చారంలోని జాతీయ రహదారిని అనుకుని ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జైన దేవాలయాన్ని సెంటిమెంట్‌గా భావిస్తున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి తెలిపారు. శనివారం జైన దేవాలయాన్ని సందర్శించిన ఆయన పార్శనాథుని విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. ఏ పని చేసినా.. ముందుగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జైన దేవాలయాన్ని సందర్శించి పార్శనాథున్ని దర్శించుకోవడం తమకు అలవాటని తెలిపారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం పార్శనాథ స్వామి అని గుర్తుచేశారు. ఇక్కడ దర్శించుకుంటే ఎంతటి పనులైనా సునాయాసంగా జరుగుతాయని తెలిపారు. అదేవిధంగా కొల్చారంకు మహాకవి మల్లినాథసూరి సంస్కృత విశ్వవిద్యాలయం మంజూరైన సందర్భంగా సీఎం కేసీఆర్‌ను కలిసి జ్ఞాపికను అందజేస్తానన్నారు. ఎమ్మెల్యే వెంట ఆలయ కమిటీ చైర్మన్ సుమిత్ చంద్ పాండ్యా, సొసైటీ చైర్మన్ మనోహర్, సర్పంచ్ ఉమా రాజా గౌడ్, వడ్ల ప్రభాకర్, గ్యాస్ కృష్ణ తదితరులున్నారు.

యువత కోసమే రాజీవ్ గాంధీ క్విజ్ పోటీలు

- టీపీసీసీ సభ్యుడు కర్నె శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

కాంగ్రెస్ పార్టీ ఈనెల 18న నిర్వహించనున్న రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ పోటీలు యువత కోసమేనని ఈ పోటీలలో యువత అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యుడు, ప్రోటోకాల్ సెక్రెటరీ కర్నె శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆన్ లైన్ క్విజ్‌కు సంబంధించిన కరపత్రాలను మండల పరిధిలోని కొత్తపేట్,కట్టెల వెంకటాపూర్ గ్రామాలలో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివంగత భారత ప్రధాని ఆశయాలు, విలువలను ప్రచారం చేసేందుకు క్విజ్ పోటీలను ప్రారంభించినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో పరీక్ష రాసి ప్రతిభ కనబర్చిన అభ్యర్థులకు నియోజకవర్గానికి ఒక మహిళా టాపర్‌కి ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం బహుమతిగా అందజేస్తామని, అదేవిధంగా మొదటి మూడు బహుమతులుగా ల్యాప్‌టాప్, టాబ్లెట్, స్మార్ట్‌ఫోన్ అందజేస్తామని, ప్రోత్సాహక బహుమతులుగా 10 చొప్పున ఇయర్ పాడ్‌లు, స్మార్ట్ వాచీలు, హార్డ్ డ్రైవ్‌లు, పవర్ బ్యాంక్‌లు వంటి అద్భుతమైన బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి 7661899899 నెంబరుకు మిస్ కాల్ ఇస్తే మెసేజ్ రూపంలో ఆన్లైన్ లింక్ వస్తుందని జూన్ 17 సాయంత్రం లోపు తమ పేర్లను లింక్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అంజిరెడ్డి, భానుచందర్,నాయకులు జహంగీర్, గడ్డం సాయిలు, విజయ్, సంగమేశ్వర్, సుదర్శన్, మహేందర్ అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామి గుట్టపై ధ్వజారోహణం ఏర్పాటు



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధి హస్తలపూర్ గ్రామ శివారులో పురాతన కాలం నుంచి సహజ సిద్ధంగా వెలిసిన లక్ష్మీనరసింహస్వామి గుట్టపై అదే గ్రామానికి చెందిన దాత సహకారంతో లక్ష్మీనరసింహస్వామి నూతన విగ్రహ ఆవిష్కరణ గతంలో చేశారు. పలుమార్లు గుట్టపై వార్షికోత్సవం నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో గజ స్థంభం లేనందున శనివారం గజ స్థంభం ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అనంతరం కలశ స్థాపన విశేష పూజలు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. గుట్టపైన నిత్య దూప దీప నైవేద్యం కొనసాగుతుందన్నారు. భక్తులకు కొంగుబంగారమై కోరిన కోరికలు తప్పకుండా నెరవేరుతున్నాయంటున్నారు.

అజీముద్దీన్ కుటుంబాన్ని పరామర్శించిన రవీందర్



నవతెలంగాణ- కొల్చారం

మండల కేంద్రం కొల్చారం గ్రామానికి చెందిన మాజీ సీనియర్ జర్నలిస్టు అజీముద్దీన్ ఇటీవల వడదెబ్బతో మరణించిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో సీనియర్ జర్నలిస్టుగా వివిధ పత్రికల్లో పని చేస్తూ సేవలందించిన అజీముద్దీన్ గత కొంతకాలంగా మతిస్థిమితంతో బాధపడుతూ ఇటీవల వడదెబ్బకు గురై మరణించడం బాధాకరమైన విషయమన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్, నాయకులు మహేశ్వర్ రెడ్డి, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

అంత్య క్రియలకు పలువురి సహాయం



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండలం జప్తి శివనూర్ గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన చింతల సంజీవులు (42) అనారోగ్యంతో శనివా రం మృతి చెందాడు. సంజీవులు మృతి చెందిన విషయం తెలుసుకున్న మైనం పల్లి రోహిత్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ ద్వారా తక్షణ సహాయం కింద రూ. 5 వేలు ఎమ్.ఎస్.ఎస్.ఓ ఆధ్వర్యంలో మృతుని అన్న చింతల బాలేశ్వకు అందించారు. గ్రామ సర్పంచ్ షేక్ షరీఫ్ తన వంతు సహాయంగా రూ. 3 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌తో పాటు వైస్ ఎంపీపీ సుజాత శంకర్, వార్డు సభ్యురాలు సాలెమ్మ గంగయ్య, కే. అంజయ్య, శరవయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి తాత్కాలికంగా రద్దు

నవతెలంగాణ-మెదక్ రూరల్

రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 22 వరకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో అధికారులు నిమగ్నమై ఉన్నందున ఈ నెల 12, 19 న నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేశామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం తెలిపారు. తిరిగి ఈ నెల 26 న సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా నడుస్తుందన్నారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి 12, 19వ తేదీలలో ప్రజావాణిలో వినతులు ఇచ్చేందుకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ 4
సిద్దిపేట
ఆదివారం 11 జూన్ 2023



ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-దుబ్బాక

ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలైన ఘటన దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో శనివారం జరిగింది. 108 అంబులెన్స్ ఈఎంటి నవీన్, పైలెట్ ప్రభాకర్, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మాజీపేట 7వ వార్డుకు చెందిన బూరు కొమురయ్య, 9వ వార్డుకు చెందిన కాస్తి స్వామిలు శనివారం ఉదయం ధర్మాజీపేట నుంచి దుబ్బాకకు స్ప్లెండర్‌పై వస్తున్నారు. ఇదే క్రమంలో మండల పరిధిలోని బల్వంతపూర్ గ్రామానికి చెందిన సుధాకర్ దుబ్బాక నుంచి ధర్మాజిపేటకు తన పల్సర్ బైక్‌పై వెళ్తున్నాడు. వీరిరువురి ద్విచక్ర వాహనాలు 9వ వార్డులోని రామాలయం మూలమలుపు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఘటనలో కొమురయ్య కుడికాలు విరిగింది. సుధాకర్ బొటనవేలు తెగింది. కాస్తి స్వామికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే వీరిని 108 వాహనంలో సిద్దిపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. కాగా ఘటనకు సంబంధించి ఎలాంటి కేసు నమోదు కాలేదని ఎస్ఐ బి.మహేందర్ తెలిపారు.

కల్యాణలక్ష్మి చెక్కు అందజేత



నవతెలంగాణ- మర్కూక్

మర్కూక్ జూన్ మర్కూక్ మండల కేంద్రంలో తంగళ్లపల్లి కావ్యకు కళ్యాణ లక్ష్మి చెక్కు సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ చేతుల మీదుగా అందజేశారు. వీరితోపాటు కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ మాధవరెడ్డి ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు అజయ్ రెడ్డి, వార్డు సభ్యులు బాపురెడ్డి టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోర్సు హనుమంత రెడ్డి, సాయిని మహేష్, శ్రీనివాస్ రెడ్డి సాయి రెడ్డి పుట్ట ఆంజనేయులు పుట్ట రవి గోపాల్ రెడ్డి భాస్కర్ రెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు సామగ్రి అందజేత



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని వింజపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్ట్రీట్ కాస్ ఆర్గనైజేషన్ హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు అవసరమైన ప్రయోగశాల పరికరాలు, ఆట వస్తువులు, ఫ్యాన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థి నేదునూరి మధు సహకారంతో వస్తువులను అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెరుగు దెవేందర్‌రెడ్డి, సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ ద్యాగటి సురేందర్, ఎస్సెమ్సీ చైర్మన్ నేదునూరి సదానందం, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, సీఆర్పీ శ్రీనివాస్, సామ మనిందర్‌రెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

- వృద్ధాశ్రమంలోని వృద్ధులకు కాంగ్రెస్ శ్రేణుల అన్నదానం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో పార్టీ కార్యలయం వద్ద మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించగా మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరై ఉత్సహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం యువజన నాయకుడు పులి కృష్ణ అధ్వర్యంలో గాగీల్లపూర్ గ్రామంలోని వృద్దాశ్రమంలోని వృద్ధులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసి అన్నదానం చేశారు. నాయకులు బోనగిరి రాజేందర్, మైల ప్రభాకర్,రొడ్డ మల్లేశం, మంకాలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే రఘునందన్‌రావు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో "సింధు భారతి ఫౌండేషన్" ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన "మెగా జాబ్ మేళా"కు ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు హాజరైనారు. ఈ జాబ్ మేళాలో సుమారు 50 కంపెనీలు పాల్గొన్నాయి. నియోజవర్గ స్థాయిలోని నిరుద్యోగ యువత హాజరైనారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాల్ని కల్పించాలన్న సంకల్పంతో ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందన్నారు. గతంలోనూ ఎస్ఐ,కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ, మెటీరియల్ అందించడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, పలువురు పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక వేసవి శిక్షణ శిబిరం ముగింపు



నవతెలంగాణ-కొండపాక

మండల పరిధిలోని ఖమ్మంపల్లి ఉన్నత పాఠశాల లో ఐదు రోజులుగా విద్యార్థులకు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. అపుడే విజ్ఞానం వారిలో అభివృద్ధి చెందుతుందన్నారు. వేసవి సెలవులలో జేవీవీ నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థులలో సృజనాత్మకతను, శాస్త్రీయదృక్పతాన్ని పెంచే విధంగా ఉన్నాయని జనవిజ్ఞాన వేదిక సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాదగిరి , జేవీవీ జిల్లా అధ్యక్షులు మొలుగు బాలరాజు చెన్నోజు లక్ష్మి ప్రధానోపాధ్యాయురాలు, జ్యోతి, ఉపాధ్యాయులు రామేశ్వర్ రెడ్డి, బాలరాజు, రవి, గ్రామ యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్యను పరామర్శించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ 15వ వార్డ్ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్యను శనివారం వారి స్వగృహంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త పరామర్శించిన . ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఇటీవల అస్వస్థతకు గురై కోలుకున్న కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కౌన్సిలర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ దైవ కార్యక్రమాలలో సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి రాజకీయ నాయకునిగా పేరు తెచ్చుకున్న ఉప్పల మెట్టయ్య ఆరోగ్యంగా నిండు నూరేళ్ళ ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కొండపోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్,నాయకులు ఆదిమూలం నారాయణ, వినయ్ భాస్కర్, సిరిపురం సత్యనారాయణ, గుడాల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మహాలింగేశ్వర దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం దౌలపూర్ గ్రామంలో శనివారం పురాతన మహాలింగేశ్వర ఆలయం నూతన దేవాలయంగా నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలింగేశ్వర దేవాలయం నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాద లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయితీ పాలక వర్గం, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ,నాయకులు సుధాకర్ రెడ్డి, ముత్యాలు, కిష్టయ్య, యాదగిరి, మహేందర్, బాలరాజు గుప్త, పుల్లయ్య, రాజు, కృష్ణమూర్తి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో జిఎస్టీ అధికారుల ముమ్మర తనిఖీలు

- గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో షాప్‌లు బంద్ చేసిన వ్యాపారస్తులు
- గజ్వేల్ మొత్తం జీరో దందా
- భయంతో గజగజ వణుకు





నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో జీఎస్టీ అధికారులు అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో అన్ని వ్యాపార సముదాయాలను తనిఖీ చేసేందుకు జీఎస్టీ అధికారులు వచ్చారు. జిఎస్టి అధికారులు వచ్చిన విషయాన్ని పసిగట్టిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వ్యాపార సముదాయాలు ముకుమ్మడిగా షాప్స్ అన్ని బందు చేశారు. సామాన్యుల నుంచి జీఎస్టీ వసూలు చేస్తూ పన్ను ఎగవేతలో వ్యాపార సముదాయాలు నెంబర్ వన్‌గా ఉన్నాయని అధికారులు వెల్లడించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో జీఎస్టీ అధికారులు వస్తే భయపడాల్సిన అవసరం ఏముందని మండి పడ్డారు. ఇక్కడ వ్యాపారస్తులు ఏ విధంగా షాపులు నడుపుతున్నారో అనేదానికి, జీఎస్టీ అధికారులకు భయపడి షాపులు బంద్ చేయడమే నిదర్శనమన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణంలో జీఎస్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలతో వ్యాపారస్తులు బెంబేలెత్తిపోయారు. అన్నమో రామచంద్ర అంటూ షాపులు బంద్ చేసి లోపల నుంచి వ్యాపారాన్ని కొనసాగించారు. జీఎస్టీ అధికారులకు సహకరించకుండా తప్పించుకునే ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ నిమగ్నమయ్యారు. షాపులను చూసి ప్రజలు ఏమన్నా బంధు నిర్వహిస్తున్నారా అని ముక్కు మీద వేలేసుకున్నారు. అంటే పరిస్థితిని బట్టి వ్యాపారస్తులు ఏ విధంగా వ్యాపారం చేస్తున్నారో తెలుసుకోవచ్చని పట్టణానికి వచ్చిన ప్రజలు చర్చించుకోవడం కనిపించింది. చేసేదేమీ లేక షాపులన్నీ బందు చేసి ఉండడంతో జీఎస్టీ అధికారులు నామమాత్రంగా తనిఖీలు నిర్వహించి వెనుతిరిగి వెళ్లిపోయారు.

కొన సాగుతున్న నాలుగు వరుసల రహదారి పనులు





నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో నాలుగు వరుసల రహదారి నిర్మాణం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మండల కేంద్రములోని వివేకానంద సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు రూ.4 కోట్లు మంజూరయ్యాయి. 700 మీటర్ల పొడవు నాలుగు వరుసల రహదారి మధ్యలో డివైడర్‌పై హైమాస్ట్ లైట్ల వెలుతురుతో నంగునూరు గ్రామానికి నూతన కళను తీసుకరాబోతుంది. నంగునూరు గ్రామంలోని కొత్త బస్టాండ్ వద్ద గల 40-50సంవత్సరాల పాత కల్వర్టును తొలగించి నూతన బ్రిడ్జిని నిర్మాణం పనులు చకా చకా సాగుతున్నాయి. వర్షానికి బస్టాండ్ ప్రాంతం పూర్తిగా నీటితో నిండి రాకపోకలు నిలిచిపోయేవి. తహశీల్దార్ కార్యాలయం ఎదుట నుంచి చెరువు మీదుగా ఉన్న సీసీ రోడ్డు పై ప్రయాణించాల్సిన పరిస్థితి ఉండేది. దీంతో ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేశారు. ఎట్టకేలకు పనులు చేపట్టారు. వర్షాలు పడకముందే పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పెన్షన్ పెంపుదలపట్ల పాలాభిషేకం











నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం వెన్నెల వికలాంగుల మండల సమైక్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగులకు వెయ్యి రూపాయల పెన్షన్ పెంచుతున్నట్లు ప్రకటించడం పట్ల ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్నెల వికలాంగుల సమైక్య మండల అధ్యక్షుడు చిట్యాల సంపత్ మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఐదువందలు ఉన్న పెన్షన్‌ను పదిహేను వందలు చేశారని అనంతరం 3016 ఇస్తున్న పెన్షన్‌ను మరో వెయ్యి రూపాయలు పెంచి దివ్యాంగుల కుటుంబాలకు ఆసరాగా నిలిచారన్నారు. దీంతో రాష్ట్రంలో సుమారు 5 లక్షల పదహారు వేల 8వందల తొంబై మందికి లబ్ధి చేకూరుతుందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, సహాయ కార్యదర్శి కంది రాజిరెడ్డి, రేవోజు బ్రహ్మచారి, తాడిచెట్టి నర్సయ్య, పాము ప్రభాకర్, ఇప్పరపల్లి సంధ్య, దొమ్మాట కృష్ణారెడ్డి, కొంపల్లి రాధ, ముత్యాల మహేందర్‌రెడ్డి, రంగు సతీష్, ఇప్పరపల్లి సాయి, బండ రాజు, గాలిపెల్లి లింగం, మాజీ జెడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ దొమ్మాట జగన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు జాలిగం శంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వేల్పుల శంకర్, పార్టీ సీనియర్ నాయకులు భీంరెడ్డి రాజిరెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

సీఎం కేసీఆర్ వికలాంగుల సమస్యలను గుర్తించి 3016 నుంచి రూ 4116 పింఛన్ పెంచినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కెమ్మసారం అశోక్ తెలిపారు. శనివారం అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు చిత్రపటాలకు సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా తమకు పింఛన్ పెంచి ఆర్థికంగా భరోసా కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ రావులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు భూపతి రెడ్డి, కవిత, యాదగిరి, శంకర్, బాబా, జోజి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్రంలో దివ్యాంగులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌కు అదనంగా రూ.1000 పెంచుతూ సీఎం కేసీఆర్ ప్రకటించడంతో వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గదరాజు యాదగిరి ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద శనివారం ఆయా గ్రామాలకు చెందిన వికలాంగులు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గదరాజు యాదగిరి మాట్లాడుతూ ఇప్పటి వరకు దివ్యాంగులకు ఇస్తున్న రూ.3116 పెన్షన్‌కు తోడు వెయ్యి పెంచి వచ్చే నెల నుంచే అమల్లోకి వస్తుందని సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల దివ్యాంగుల ఆనందానికి అవధులు లేవని, మా వికలాంగులం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పాల బాల నర్సయ్య, మొహన్ రెడ్డి, చింతకింది ప్రేమలత, ఆరుట్ల లక్ష్మి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం జేపీ తండాలో వికలాంగులకు వేయి రూపాయల పింఛన్ పెంపును హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బిక్షపతి నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు పెద్ద పీట వేస్తుందన్నారు. వికలాంగులకు జూలై నుంచి రూ.3116 బదులుగా రూ.4116పింఛన్‌అందుతుందన్నారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

వికలాంగులకు ఆర్థిక ఇబ్బందులను అర్థం చేసుకొని రూ.1000 పెన్షన్ పెంచడాన్ని హర్షిస్తూ వికలాంగులు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే సతీష్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వచ్చే నెల నుంచి రూ. 4016 రూపాయలు పెన్షన్ ఇవ్వడం పట్ల వికలాంగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గంటల లింగయ్య, కాయిత నవీన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మెడబోయిన వెంకటేష్, కోహెడ మండల అధ్యక్షులు చిట్యాల సంపత్ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

వికలాంగులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌కు అదనంగా వెయ్యి పెంచుతూ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఎంఎస్‌పీ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మల్లిగారి యాదయ్య మాదిగ తెలిపారు. చేర్యాల మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమాల వల్ల వికలాంగులకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం రూ.1000 పెన్షన్ పెంచిందన్నారు. పెంచిన ఈ పెన్షన్‌ను స్వాగతిస్తున్నామని, రూ. 4 వేల పెన్షన్ సరిపోదని మరో రూ. 2వేలు పెంచి 6 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ పోరాటాలతో సాధించిన ఫలాలు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఏదో ఒక రూపంలో అనుభవిస్తున్నారని, మహాజన సమాజం మందకృష్ణ మాదిగకు రుణపడి ఉందన్నారు.

ధరణితో ఇబ్బందులను ఎదుర్కొంటున్న రైతులు

- తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే
- హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి



నవతెలంగాణ-కోహెడ

ధరణి పోర్టల్‌తో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నాగసముద్రాల గ్రామంలో పల్లెపల్లెకు ప్రవీనన్న గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. తొలుత కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి ఇంటింటా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత నెరవేర్చబోయే హామీలను ప్రజలకు వివరించారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. అలాగే ఎన్నో అవక తవకలతో కూడిన ధరణి పోర్టల్‌ను తీసుకు వచ్చి రైతులను, ప్రజానికాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. అలాంటి పోర్టల్‌ను రద్దు చేస్తామంటున్న కాంగ్రెస్ పార్టీని బంగాళా ఖాతంలో తొక్కాలంటున్న కేసీఆర్‌కు కాంగ్రెస్ గొప్పతనం తెలియనిదే, తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాతో ఫోటో దిగారా అని ప్రశ్నించారు. దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ కనీసం పేదలకు 30 గుంటల భూమి ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏక కాలంలో రూ.2 లక్షలు రైతులకు రుణ మాఫీ చేస్తామన్నారు. అలాగే రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల సాయం చేస్తామని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని, ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కనీస పింఛన్ రూ. 5000 ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బస్వ రాజు శంకర్, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంక చందు, నాగ సముద్రాల గ్రామ శాఖ అధ్యక్షులు పెరుక రామ చంద్రం, మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్ , వరికోలు ఎంపిటిసి జయ రాజు, హుస్నాబాద్ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి అయిలయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది శంకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూలం శ్రీనివాస్ గౌడ్, హుస్నాబాద్ టౌన్ కౌన్సిలర్‌లు చిత్తారి పద్మ, వల్లపు రాజు, పూన్న లావణ్య సది, నాయకులు గడ్డం దుర్గా రెడ్డి, బందెల బాల కిషన్, వేల్పుల వెంకటస్వామి, సంగెం కిషన్, రాచ కొండ అశోక్ రావు,శనిగరం తిరుపతి, గూడ స్వామి, చింతల పల్లె జనార్దన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పెరుక రాములు, మంద దయాకర్, పాతూరి ప్రభాకర్ రెడ్డి, బురుగుల రమేష్, తిరుపతి గౌడ్, ర్యాగటి వెంకటి, సూదగోని మధు, రమణా రెడ్డి, అనంతారం మల్లయ్య, పారునంది కర్ణాకర్, దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ శర్మ



నవతెలంగాణ-సిద్దిపేట

చిన్నారులు చేసిన నృత్యం అబ్బురపరిచిందని, ఇంకా ఎన్నో ఉన్నతమైన శిఖరాలకు ఎదుగాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ శర్మ అన్నారు. శ్రీ లంబోదర కల్చర్ అకాడమీ, శ్రీ విఘ్నరాజా కూచిపూడి అకాడమీ సంయుక్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది నృత్యోత్సవము -2023 వెంకటేశ్వర స్వామి దేవాలయ ధ్యాన మందిరంలో నిర్వహించారు. భాగంగా శ్రీ విఘ్నరాజ కూచిపూడి అకాడమీ వేసవి నాట్య శిక్షణ 45 రోజుల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన రాధా కృష్ణ శర్మ, బావుపల్లి యాదగిరిలు మాట్లాడుతూ ప్రాచీన కళ నృత్యాలను భవిష్యత్ తరాలకు అందించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు ఓపికగా నేర్పిన గురువు డాక్టర్ మౌనికను ఈ సందర్భంగా ప్రశంసించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంస పత్రాలు , గోల్డ్ మెడల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తీగుళ్ల సరస్వతి రామ శర్మ, స్వప్న , ఆకుల ప్రసాద్ , కళా అశోక్ నక్కా, చిన్నరుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు యాదగిరి జన్మదిన వేడుకలలో ఎఫ్డీసీ చైర్మన్



నవతెలంగాణ-రాయపోల్

నవ తెలంగాణ గజ్వేల్ పీసీ ఇంచార్జ్, సీనియర్ జర్నలిస్ట్ నాయిని యాదగిరి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. యాదగిరి జన్మదిన వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, నవ తెలంగాణ ఉమ్మడి మెదక్ జిల్లా రీజియన్ మేనేజర్ రేవంత్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయిని యాదగిరి గత 20 సంవత్సరాలుగా పత్రికా రంగంలో పనిచేస్తూ ఎన్నో వార్త కథనాలు తన కలంతో రాస్తూ జర్నలిజం వృత్తికే వన్నె తెచ్చారు. జర్నలిస్టుగా విశేషమైన సేవలను అందిస్తూ ఎన్నో ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తారు. అలాంటి యాదగిరి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ విద్యుత్ శాఖ ఏఈఈ సత్యం, ఉమ్మడి మెదక్ జిల్లా సర్క్యులేషన్ ఇన్చార్జ్ నారాయణ, గజ్వేల్ డివిజన్ ఏడీవీటీ ఇన్చార్జి నరసింహారెడ్డి, నవతెలంగాణ జర్నలిస్టులు జాలని యాదగిరి, మిరుదొడ్డి మహేష్, కొండపాక సంజీవ్, తొగుట నర్సింలు, రాయపోల్ పుట్ట రాజు, సాక్షి పర్వ రాములు తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్‌లో సామూహిక శ్రీమంతాలు



నవ తెలంగాణ -దౌల్తాబాద్ : సామూహిక శ్రీమంతాల్లో భాగంగా మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని నాలుగవ అంగ న్వాడి పాఠశాలలో శనివారం సామూహిక శ్రీమంత కార్యక్రమా న్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీటీసీ ఆదివానిత ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ప్రభుత్వం గర్భవతులకు శ్రీమంతలను ఆమె చేతుల మీదుగా చేయడం సంతోషకరమన్నారు. గర్భవతులను బాలింతలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు రాకుండా అంగన్వాడి టీచర్లు బోధించే అంశాలను తప్పనిసరిగా ఆచరించాలన్నారు. అంగన్వాడి పాఠశాలలో ఉచితంగా అందించే ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ తల్లి ఆరోగ్యంగా ఉంటారని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు ప్రతిభ హాస్పిటల్ సిబ్బంది కర్తతో పాటు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామానికి చెందిన నెల్లుట్ల ఎల్లవ్వ , వరమాండ్ల జగ్గయ్య ఇటీవలే మృతి చెందారు. నిరుపేద కుటుంబ పరిస్థితి గురించి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకు ఫోన్‌లో గ్రామస్తులు వివరించారు. మంత్రి ఆదేశాల మేరకు నెల్లుట్ల ఎల్లవ్వ, పరమాండ్ల జగ్గయ్య కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అంద జేశారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి కమాల్ షరీఫ్, కోనేటి సత్యం, రంగు రాజు గౌడ్, తత్తరి రామచంద్రం, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పరమాండ్ల మల్లేశం, బాల చారి ఇజారొద్దీన్,రియాజొద్దీన్ రఫీ యొద్దీన్ పాల్గొన్నారు

నిధుల దుర్వినియోగంపై విచారణకు ఆదేశం

నవతెలంగాణ-చిన్నకోడూరు : చిన్నకోడూరు మండల పరిధిలోని కమ్మర్లపల్లి గ్రామ పంచాయతీలోని నిధులు గ్రామ సర్పంచ్ కాలువ ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి 2009 నుంచి నేటి వరకు దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని అదే గ్రామానికి చెందిన ఇరుమళ్ల ఎల్లయ్య ఫిర్యాదు మేరకు చిన్నకోడూరు ఎంపిఓ గ్రామాన్ని సందర్శించి సమగ్ర విచారణ జరిపి 7 పని దినములలోపు నివేదిక ఇవ్వాలని సిద్దిపేట జిల్లా పంచాయతీ అధికారి విచారణకు ఆదేశించారు.

బలహీన వర్గాలకు వరం సీఎం సహాయనిధి

నవతెలంగాణ-రాయపోల్

బడుగు బలహీనవర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ తాడం కృష్ణ అన్నారు. శనివారం రాయపోల్ మండలం కృష్ణ సాగర్ గ్రామానికి చెందిన సొక్కం యాదగిరి రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం ప్రగతి బాటలో నడిచినట్లని పేర్కొన్నారు. నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతూ నిరంతరం వారి అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యానికి గురై ప్రాణాలను పోగొట్టుకోవద్దన్న సంకల్పంతో సీఎమ కేసీఆర్ వారి కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు సీఎం సహాయనిధి పథకం ద్వారా వారిని ఆదుకోవడం కోసం సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎవరైనా సరే అనారోగ్యానికి గురైనప్పుడు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ది పొందాలని తెలిపారు. ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో పేదలకు సీఎం సహాయనిధి కింద అనేక మందికి లబ్ది చేకూరుతుందని నిరుపేదలకు అండగా నిలుస్తున్నందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెగ్గ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



12న జరిగే మహాధర్నా విజయవంతం చేయాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

నెల 12న రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ధర్మ సమాజ్ పార్టీ చేపట్టే మహాధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్ కోరారు. గడప గడపకు ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం పోతారం (ఎస్) గ్రామంలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చి 70 సంవత్సరాలు గడిచినా దేశంలో, రాష్ట్రంలో మెజారిటీ ప్రజల జీవితాలలో మౌలికమైన మార్పులు రావడం లేదన్నారు. భారత రాజ్యాంగ విలువలు, అందులోని అంశాలను ప్రజలకు తెలియనివ్వక పోవడం వల్లనే వెనుక పడుతున్నారన్నారు. ధర్మ సమాజ్ పార్టీ ప్రజల దరికి భారత రాజ్యాంగ గ్రంథాల్ని ఉచితంగా అందించి, అవగాహన కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. నాయకులు ఎల్లన్న, భిక్షు, ప్రవీణ్, నరేష్, వెంకటేశ్ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ అమలుపై ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిరసనగా రేపు డీఎస్పీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిర పార్క్ వద్ద మహాధర్నా తలపెట్టినట్టు డీఎస్పీ మండలాధ్యక్షుడు లింగాల సురేశ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని జిల్లా, మండల కేంద్రాల్లోని అధికారులకు వినతిపత్రమందజేసి డీఎస్పీ నాయకులు సుదీర్ఘ పోరాటాలు చేసినా ప్రభుత్వాలు రాజ్యాంగ అమలుపై నిర్లక్ష్య దోరణి అవలంబించడం రాజ్యాంగాన్ని కించపరచడమేనని ఆరోపించారు. భారత రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన లేకపోవడం వల్లనే నేడు ప్రభుత్వ వ్యవస్థలు భ్రష్టు పడుతున్నాయని, రాజ్యాంగాన్ని పాఠశాల పాఠ్యపుస్తకాల్లో బోధనాంశంగా చేర్చాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాజ్యాంగంపై అవగాహన కలిగియుండే అవశ్యకత ప్రజలందరికి ఉందన్నారు. ప్రభుత్వాలు అవగాహన కల్పించాలని లేని పక్షంలో డీఎస్పీ అధ్వర్యంలో ధర్నా నుండి మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.రేపు ఇందిర పార్క్ వద్ద తలపెట్టిన మహాధర్నాను డీఎస్పీ నాయకులు,అంబేద్కర్ వారసులు,మేధావులు,యువత పెద్ద సంఖ్యలో హాజరై విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.



నవ తెలంగాణ - సిద్దిపేట

భారత రాజ్యాంగాన్ని బోధించాలి, భారత రాజ్యాంగాన్ని పంచాలని, టీచ్ కాన్స్టిట్యూషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కాన్స్టిట్యూషన్ బుక్ అనే డిమాండ్తో మే 2 నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు రిప్రజెంటేషన్ ఇచ్చినా స్పందించకపోవడంతో ఈ నెల 12న హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవిబాబు కోరారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12న జరిగే ధర్నా కార్యక్రమాన్ని అన్ని వర్గాల వారు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు డి.బి.రాజ్, లక్ష్మణ్, మంద జ్యోతి, పెద్దిగాని బాబు, రామాంజి, దీపక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నూతన కమిటీ అధ్యక్షుల ఎంపిక

నవతెలంగాణ-తొగుట

బీఆర్ఎస్ అనుబంధ నూతన కమిటీ అధ్యక్షులను ఎంపిక చేశామని మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ అనిల్ కుమార్‌లు అన్నారు. శనివారం మండలంలోని రాంపూర్ గ్రామంలో యూత్ కమిటీ, సోషల్ మీడియా, విద్యా ర్థి విభాగం కమిటీలను ఎంపిక చేశామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు నూతన కమిటీల అధ్య క్షులను ఎంపిక చేశామన్నారు.యూత్ అధ్యక్షుడు శేరుపల్లి స్వామి, ఉపాధ్యక్షులు బోదాసు రాజు, సోషల్ మీడియా కమిటీ అధ్యక్షులుగా కొమ్మెర అంకుశం, విద్యార్థి విభాగం అధ్యక్షులు లచ్చోళ్ళ ప్రశాంత్, ఉపాధ్యక్షులు జంగిటి రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు సురేష్ గౌడ్, పరమేశ్వర్ రెడ్డి, బండారి రమేష్ గౌడ్, బైరెడ్డి, లచ్చోళ్ళ నాగరాజు, రాంపూర్ గ్రామ అధ్యక్షులు జంగిటి భిక్షపతి, అప్ప నపల్లి నర్సింలు, తోయేటి వెంకటేశం, కనకరాజు, అప్పనపల్లి వెంకటేశం, గ్రామ రైతు బంధు అధ్యక్షులు నర్సోళ్ల లచ్చయ్య, కొండ భాస్కర్, రుద్రారం కనకరాజు, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



శిక్షణా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నంగునూరు : కుట్టు శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ పంగ కుమార్ తెలిపారు. శనివారం నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎస్ఆర్ ఫండ్ (సెంటర్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్) సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక బ్యాచ్‌కు 50 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. 18-40 సంవత్సరాలు లోపు వారు అర్హులన్నారు. 45 రోజుల పాటు నిర్వహించే శిక్షణకు ఆసక్తి గలవారు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. శిక్షణలో మధ్యాహ్నం భోజనం వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగవ్వ, ఉమా, భాగ్యలక్ష్మి, వెంకటలక్ష్మి, ఐకెపి సీఏ శ్రీనివాస్, గ్రామ మహిళలు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలి

నవ తెలంగాణ-సంగారెడ్డి



మెరుగైన విద్య కోసం తల్లితండ్రులు తమ పిల్లలు, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే చేర్పించాలని హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ అధ్యక్షులు ఎం.రాహుల్ కోరారు. ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచిందన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలే ముద్దని, మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సన్నబియ్యంతో కూడిన నాణ్యమైన భోజనం లభిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి మంచి విద్యనందించాలని పిల్లల తల్లితండ్రులను కోరారు. కార్యక్రమంలో సభ్యులు అఖిల్, వికాస్, రాహుల్ పాటిల్, రాజ్ కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

గాలి దుమారం.. లేచిన ఇంటి రేకులు...తప్పిన ప్రమాదం

నవ తెలంగాణ- హుస్నాబాద్ రూరల్



శనివారం రాత్రి గాదుపు, దుమారం లేవడంతో హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామానికి చెందిన పొన్నబోయిన లత ఇంటి పై కప్పు రేకులు ఒకసారిగా వచ్చిన గాలికి లేచిపోయాయి. అప్రమత్తమైన లత తన ఇద్దరు పిల్లలను బయటకు తీసుకొని వచ్చి ప్రాణాలు కాపాడుకున్నారు. ఇంట్లో ఉన్న వస్తువులు ధ్వంసం అయ్యాయి. ఇంటి పై కప్పు లేచి ఇంట్లో ఉన్న వస్తువులతో పాటు ఇతర సమగ్ర పూర్తిగా దెబ్బతిన్నాయి. పేద కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని లత వేడుకుంటుంది.